


## గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

-గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్

-పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 07, మే 2023 | 16 పేజీలు




## ధాన్యం కొనుగోళ్ళు ఎటువంటి ఫిర్యాదులు లేకుండా నిర్వహించాలి

ధాన్యం కొనుగోలులో బిల్లుల చెల్లింపులు సత్వరమే జరగాలి

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లతో సి.ఎస్. సమీక్ష

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:**

రైతుల నుండి సేకరిస్తున్న ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు సంబంధించిన బిల్లులను సత్వరమే పరిష్కరించేందుకు చొరవచూపాలని ఆమె సూచించారు. శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో వివిధ అంశాలపై సిఎస్ సమీక్ష నిర్వహించారు. డబుల్ బెడ్ రూమ్ పథకంతో పాటు కంటి వెలుగు, ఆరోగ్య మహిళా, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ఎరువుల నిల్వలను సమకూర్చుకోవడం, జీవో నెం.లు 58,59,76,118 అమలు, ఆయిల్ పామ్ లక్ష్య సాధన తదితర అంశాల ప్రగతిని సమీక్షిస్తూ సూచనలు చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని రైతుల నుండి సేకరించి, పారాబాయిల్డ్ రైస్‌మిల్లులకు తరలించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగుల


2లో...




## ఆహార భద్రత కార్డుల పంపిణీపై.. సందిగ్ధం


2 లో..


నిలిచిపోయిన కొత్త కార్డుల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ

రేషన్ కార్డుల్లో సవరణలకు లబ్దిదారుల నిరీక్షణ

**ప్రభాతవార్త-నల్లగొండ :** దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదల కడుపు నింపే ఆహారభద్రత కార్డుల పంపిణీపై సందిగ్ధం నెలకొంది. కొత్త కార్డుల దరఖాస్తుల స్వీ కరణ ప్రక్రియ నిలిచిపోయింది. మార్పులు, చేర్పులకు కూడా అవకాశం లేకుండా పోయింది. వివిధ కారణాలతో తొలగింపునకు గురైన కార్డుల వినియోగదారులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షణ చేస్తున్నారు. మీసేవలో దరఖాస్తు చేసుకునే పోర్టల్ తెరచు కోవడం లేదు. గతంలో దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో ఆప్షన్ అందుబాటులో ఉండేది. ప్రస్తుతం అది లేకపోవడంతో ఆరునెలలుగా బాధితులకు ఎదురు చూపులు తప్పడం లేదు. కొత్తగా వివాహం చేసుకున్న వారి భార్యాపిల్లలకు సంబంధించి మా ర్పులు, సవరణలు జరగడం లేదు. దీంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోతున్నారు.

## ట్రాక్టర్లతో లోకల్ మిల్లులకు ధాన్యాన్ని తరలించండి

జిల్లా కలెక్టర్ వెంకట్‌రావు

**ఆత్మకూర్‌ఎస్, మే 6, ప్రభాతవార్త:**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీలు అందుబాటులో లేనప్పుడు ట్రాక్టర్లతో లోకల్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు అన్నారు. శనివారం ఆత్మకూర్ ఎస్ మండల కేంద్రంలో పీఏసీఎస్, దాచారం ఐకెపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని పొలాల వద్దనే ఆరబెట్టుకుని తూర్పారబట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు. మేచర్ వచ్చి కాంటాలు అయినప్పటికీ లారీలు సరిగా రావడం లేదని రైతులు, కేంద్ర నిర్వాహకులు కలెక్టర్‌కు తెలిపారు. వెంటనే లారీ కాంట్రాక్టర్స్ ఆర్టీవోతోను కలెక్టర్ ఫోన్ మాట్లాడి ఒంగోల్ కేంద్రాలకు లారీలను సకాలంలో పంపించి ధాన్యం తరలించాలని సూచించారు. కలెక్టర్ వెంట తాహసీల్దార్ పుష్ప, ఏఓ దివ్య, ఆర్ఐలు అంజయ్య, రమేష్, ఏపీఎం మంజుల, సీఈఓ లక్ష్మారెడ్డి, శ్రీకాంత్, మల్లికార్జున్, రాము, అబ్బగాని బిక్షం, రైతులు ఉన్నారు.



## ట్రయల్ రన్.. సక్సెస్

ఎమ్మెల్యే కృషి ఫలితంగానే ప్రాజెక్టు పూర్తి

ఈ నెల చివరికల్లా సిఎం చేతుల మీదుగా ప్రారంభం



### కల.. నెరవేరిన వేళ..

**నార్కట్‌పల్లి, మే 5 ప్రభాతవార్త**

కల సాకారమైంది....గత కొన్నేళ్ళనుండి పట్టిపీడిస్తున్న ఫ్లోరైడ్ నుండి విముక్తి కలిగింది.సాగు తాగు నీరందించే బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు పూర్తి కావడంతో ఈ ప్రాంత రైతులకు ఎంతో మేలు జరగనుంది.నల్లగొండ జిల్లా ప్రజలకు


2 లో..




**భువనగిరి, ప్రభాతవార్త :**

పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా 51వ రోజు శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండల కేంద్రంలో చేనేత కార్మికులతో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి సరైన ప్రోత్సాహం లేక చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని, మూడేళ్ళుగా వారికి ప్రభుత్వం


2 లో..


## చేనేత కార్మికులకు ప్రోత్సాహం కరువు

ప్రభుత్వం పరిహారం తక్షణమే అందజేయాలి

సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

ప్రియాంక గాంధీ కోసం పోచంపల్లి పట్టు చీరలను ఖరీదు చేసిన సీఎల్పీనేత భట్టి

# ఆహారభద్రత కార్డుల పంపిణీపై సందిగ్ధం

(మొదటి పేజీ తరువాయి..)

**నాలుగు దశల్లో ప్రక్రియ...**

ఆహారభద్రత పథకం కింద పేద కుటుంబాలకు బియ్యం, చక్కెర, పప్పులు, గోధుమలు సరఫరా చేస్తున్నారు. గతంలో కార్డుల్లో ఏమైనా పొరపాట్లుంటే సవరణకు అవకాశం ఉండేది. కొత్తగా వివాహం చేసుకున్న వారి పేర్లను చేర్చడానికి అవకాశం ఉండేది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే క్షేత్రస్థాయిలో గిర్దావరు, డిప్యూటీ తహశీల్దార్ పరిశీలిస్తారు. వీటిని క్షుణ్ణంగా తనిఖీచేసి మండల స్థాయిలో తహశీల్దారు ఆమోదం తెలిపి జిల్లా పౌరసరఫరాల శాఖకు నివేదిస్తారు. అక్కడ మరోసారి పరిశీలించిన తర్వాత జిల్లా పౌరసరఫరాల అధికారి ఆమోదముద్ర వేస్తారు. ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే మార్పులు, చేర్పులు జరుగుతాయి. అయితే రెండేళ్లకు పైగా దరఖాస్తులకు మోక్షం లేదు. ఆరునెలలుగా ఆన్‌లైన్ ఆప్షన్ తెరుచుకోవడం లేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.

**పథకాలకు దూరం..**

– పేద కుటుంబాలకు వర్తించే ప్రభుత్వ పథకాలన్నీ రేషన్ కార్డులతో ముడిపడి ఉంటాయి.

– అనారోగ్యానికి గురైన వారికి ఆరోగ్యశ్రీలో ఉచిత వైద్యసేవలు అందుతున్నాయి.

– రేషన్ కార్డుల్లో పేర్లు లేకపోవడంతో ఆరోగ్యశ్రీ కింద చికిత్స చేయడం లేదు.

– రెండు పడక గదుల ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేకుండా పోతోంది.

– ప్రభుత్వ రాయితీ పథకాలకు అర్హత ఉన్నప్పటికీ లబ్ధిపొందే వీలులేని పరిస్థితి.

**ప్రభుత్వం నుంచే అనుమతి రావాలి..**

రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు, కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో ఆప్షన్ కనిపించడం లేదు. ఆరోగ్యశ్రీ ఇతర అవసరాల కోసం ప్రజలు వస్తున్నారు. అయితే, ఇది మా పరిధిలో లేదు. ప్రభుత్వం నుంచి అనుమతి రావాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.

**మూడేళ్లుగా ఎదురు చూస్తున్నా..**

నాకు నాలుగేళ్ల కూతురు, మూడేళ్ల కొడుకు ఉన్నారు. రేషన్ కార్డులో భార్య ఇద్దరు పిల్లలను చేర్పించేందుకు మూడేళ్ల కిందట దరఖాస్తు చేసుకున్నా. రేషన్ సరుకులు రావడం లేదు. ప్రభుత్వ పథకాలకు దూరమ వుతున్నామని చండూరు మండలానికి చెందిన సత్యనారాయణ తెలిపారు.

**అధికారుల నుంచి స్పందన లేదు..**

నా కుమార్తె పేరు చేర్చడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేశాను. అధికారులను సంప్రదిస్తే ఎలాంటి స్పందన లేదు. జిల్లా స్థాయిలో పెండింగ్ ఉన్నట్లు కనిపిస్తోంది. రేషన్ కార్డులో చేర్పుల కోసం నిరీక్షణ తప్పడం లేదని నల్లగొండ పట్టణం విటి కాలనీకి చెందిన రామారావు అన్నారు.

# చేనేత కార్మికులకు ప్రోత్సాహం కరువు

ఇవ్వాల్సిన పరిహారం కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేసిన చేనేత కార్మికుల మాటలు విని సీఎల్పీ నేత చలించిపోయారు. చీరలు తయారు చేయడానికి చేనేత కార్మికులు పడేటటువంటి శ్రమ, చీరలు తయారు చేసే మగ్గాలను నేతన్నలను నేసే విధానాన్ని ప్రత్యక్షంగా వాటిని నేస్తూ పరిశీలించారు. పెద్ద ఎత్తున గుమ్మిగూడిన చేనేత కార్మికులు కాంగ్రెస్ పార్టీ పక్షాన చేనేత రంగాన్ని ప్రతికించాలని భట్టిని కోరారు. చేనేత కార్మికులకు కాంగ్రెస్‌కు విడదీయని అనుబంధం ఉందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పోగొట్టడానికి ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవడానికి చేనేత స్వయం ఉపాధి పెద్ద ఎత్తున ఉపయోగపడుతుందని, దీని ద్వారా నిరుద్యోగ సమస్యను కొంత మేరకే తగ్గించవచ్చునని సీఎల్పీ నేత భట్టి వివరించారు. హైదరాబాద్ సరూ ర్నగర్‌లో ఈ నెల 8వ తేదీన నిర్వహిస్తున్న యువ సంఘర్షణ సభకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ప్రియాంక గాంధీకు పోచంపల్లి చేనేత కార్మికులు నేసిన చీరలు బహూకరించడానికి సిల్క్ చీరలను సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఖరీదు చేశారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పోచంపల్లి చీరలను కొనుగోలు చేయడం తమ వృత్తిని ప్రోత్సహించినట్లుగా భావిస్తున్నామని అక్కడి కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

# ధాన్యం కొనుగోళ్ళు ఎటువంటి ఫిర్యాదులు లేకుండా నిర్వహించాలి

కొరత తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, కొనుగోలు, చెల్లింపుల విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ఈవిషయంపై జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మాటా ్లడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 3లక్షల 23వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రతి రోజు 40కోట్ల విలువ గల ధాన్యం సరాసరి 18వేల మెట్రిక్ టన్నుల నుంచి 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం చెల్లింపులు సత్వరం పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పది రోజుల వ్యవధిలో కనీసం యాభైశాతం బియ్యం నిల్వలను పౌర సరఫరాల శాఖకు రైస్ మిల్లర్లు చేరవేసేలా చూడాలని గడువు విధిం చారు. ఆరోగ్య మహిళా, కంటి వెలుగు కార్యక్రమాలకు మంచి స్పందన లభిస్తోందని వీటి ద్వారా ప్రజలకు మరింత నాణ్యమైన సేవలందేలా చొర వ చూపాలని సిఎస్ సూచించారు. ఇప్పటికే కంటి వెలుగు కార్యక్రమం 69రోజులు పూర్తి చేసుకుందని ఇదే తరహాలో మిగిలి న 31రోజుల పాటు శిబిరాలను పకడ్బందీగా నిర్వహిస్తూ లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ప్రిస్క్రిప్షన్ అద్దాల పంపిణీ త్వరగా జరిగేలా పర్య వేక్షణ చేయలన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మహి ళలు వినియో గించుకునేలా చూడా లని, ఈకార్యక్రమం అమలవుతున్న ఆసుపత్రులను క్రమం జిల్లా కలెక్టర ్లు,సీనియర్ అధికారులు క్రమ తప్పకుండా సందర్శిస్తూ అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలిం చాలన్నారు. రెండు పడక గదుల ఇళ్ల కేటా యింపు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా, అధనపు కలెక్టర్ (రెవిన్యూ)భాస్కర్‌రావు, సంబంధిత శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

గిరిజన సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ స్టే జీ వద్ద రూ.333.50లక్షలతో బీటీ రోడ్డు, మల్కాపూర్ గ్రామంలో రూ.210 లక్షలతో బీటీ రోడ్డు పనులకు మంత్రి సత్యవతిరాథోడ్, ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మాదాపూర్ గ్రామం లోని పీఎన్ఆర్ గార్డెన్‌లో గిరిజన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. తుర్కపల్లి మండలం, బొమ్మలరామారం మండలానికి బీటీ రోడ్ల అవసరాల నిమిత్తం రూ.11 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని సంక్షే మ పథకాలు ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని సంక్షేమ పథకాలను దేశ ప్రజలు కావాలని కోరుకుం టున్నారని అన్నారు. రాబోయే కాలంలో రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభు త్వం అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కేసీఆర్ చేస్తున్న సంక్షే మ పథకాలు పుట్టినప్పటి నుండి చనిపోయేంతవరకు ప్రతి ఒక్కరికి ఉపయోగపడే విధంగా ప్రత్యేక ప్రణాళికలతో సంక్షేమ పథకాలను అందుబా టులోకి తీసుకువస్తున్నారని అన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలా ల్ జయంతికి ముందు రూ.2కోట్లుతో హైదరాబాద్‌లో బంజారాభవన్‌ను నిర్మిస్తామని అన్నారు. గిరిజన ప్రజలు ఇబ్బంది పడుకుండా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని అన్నారు. రెండు మండలాల్లో గిరిజనులు ఎక్కువ శాతం ఉంటారని ఎమ్మెల్యే తమ తీసుకురావడంతో నిధులను కేటాయించినట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి మరో రూ.10 కోట్ల వరకు మంజూరు హామీ ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని గిరిజనులు అభివృద్ధి పథంలో నడవాలని అన్నారు. అనంతరం ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విఫ్, ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, నియోజకవర్గ బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాల ఇంచార్జ్ ఎమ్మెల్సీ యాదవరెడ్డి, డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ రాష్ట్ర వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, తెలంగాణ ట్రైకా ర్ చైర్మన్ ఇస్లావత్ రామ చంద్రునాయక్, మదర్ డైరీ చైర్మన్ శ్రీకర్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్ కొమ్మి రిశెట్టి నరసింహులు, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, ఎంపీటీసీ లు పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కరు ణాకర్, కోమటిరెడ్డి సంతోష, సర్పం చ్‌లు పోగుల ఆంజనేయులు, ఇమ్మడి మల్లప్ప, అమరా బాలకృష్ణ, వెన్ను కుచి రామ్మోహన్‌శర్మ, నాగారం మహే oదర్, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, సురేష్, నాం సాని సత్యనారాయణ, బీఆర్ఎస్ యువ నాయకుడు గట్టు తేజస్వి నిఖిల్, ఉపసర్పంచ్ సీతరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు బద్దు నాయక్, పత్తిపాటి మంజుల, మాజీ ఎంపీపీ బో రెడ్డి రామిరెడ్డి, మాజీ సర్పంచ్ హరి నాయక్, తుర్కపల్లి, బొమ్మల రామారం మండలాల గిరిజన నాయకులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# ట్రయల్ రన్ సక్సెస్

(మొదటి పేజీ తరువాయి..)

ఫ్లోరైడ్ నుండి విముక్తి కలిగించేందుకు 2007 సెప్టెంబర్ 11 న అప్పటిముఖ్యమంత్రి దివంగత వైఎస్.రాజశేఖర్ రెడ్డి చేతులమీదుగా, అప్పటి ఐటి శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేశారు.ప్రాజెక్టు నిర్మాణం కోసం 700 కోట్లను అప్పటి ప్రభుత్వం అంచనా వేసింది.ప్రాజెక్టును మూడేళ్లలో పూర్తి చేస్తామన్న వైఎస్ కల నెరవేరలేదు.ఆ తరువాత అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిని సారించింది.ఈ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రత్యేకంగా దృష్టిని కేంద్రీకరించారు.ప్రభుత్వం నుండి నిధులను రాబట్టడంలో విజయం సాధించారు.ఒక దశలో ఎమ్మెల్యే లింగయ్యను కొంతమంది ప్రజాప్రతినిధులు హేళణ కూడా చేశారు.అయినప్పటికీ ఎమ్మెల్యే లింగయ్య మాత్రం ధైర్యసాహసాలతో ముందుకు వెళ్ళి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఒత్తిడి తీసుకువచ్చి అధిక నిధులను రాబట్టడంలో సఫలమయ్యారు.ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈ నీటితో రైతుల కాళ్ళు కడగుతానని అన్న ఎమ్మెల్యే లింగయ్య కల సాకారమైంది.శనివారం నాడు అధికారులు ఏర్పాటు చేసిన ట్రయల్ రన్‌ను ప్రారంభించి రిజర్వాయర్ నుండి నీటిని పంపిణీ చేశారు.



**ఇది ప్రాజెక్టు లక్ష్యం :**

సాగు త్రాగు నీరందించే బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు 0.3 టిఎంసీల సామర్థ్యంతో ప్రభుత్వం నిర్మించింది.ఈ ప్రాజెక్టుకు క్రింద లక్ష ఎకరాలకు సాగు నీరు,నూటతొమ్మిది గ్రామాలకు త్రాగు నీరు అందనుంది.ముఖ్యంగా నల్లగొండ జిల్లాలోని నకిరేకల్, మునుగోడు, తుంగతుర్తి,భువనగిరి నియోజకవర్గాలకు సాగునీరు పూర్తి స్థాయిలో అందనుంది.లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ కాలువ పనులను కూడా త్వరలోనే పూర్తి చేసే ందుకు ప్రభుత్వం చర్యలు కూడా వేగవంతంగా చేపట్టింది.

**కల సాకారమైంది..ఎమ్మెల్యే**

గత కొన్ని ఏళ్ళ నుండి ఫ్లోరైడ్ పీడిత గ్రామాల ప్రజలకు విముక్తి కలిగించేందకు కృష్ణా జలాలను తీసుకురావడమే తన లక్ష్యంగా ముందుకు వెళ్ళానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.శనివారం ట్రయల్ రన్ విజయవంతం అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం ఒక ఎత్తయితే నియోజకవర్గ పరిధిలోని తన స్వగ్రామం బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు పూర్తి కావడం తనకు ఆనందాన్ని కలిగించిందని అన్నారు.2008లో ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీనుండి ఎన్నికలలో గెలిచినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోవడంతో నా కల నెరవేరలేదన్న దిగులుతో ఉండగా కేసీఈఆర్ ప్రాజెక్టు పూర్తి చేయడానికి హామీ ఇవ్వడంతో కేవలం బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును పూర్తి చేయడం మరియు నియోజకవర్గ అభివృద్ధి కోసమే టీఆర్ఎస్‌లో చేరానని, తాను పార్టీ మారిన ముఖ్యఉద్దేశ్యం పూర్తయిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఇచ్చిన మాట నెరవేర్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఐటి శాఖ మంత్రి కేటీఆర్, విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మరియు ఎంపి బడుగుల లింగయ్య ల సహకారంతో ప్రాజెక్టును పూర్తి చేశామని తెలిపారు.తాను రెండోసారి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తరువాత కొంతమంది తన వల్ల ఏమీ కాదని అవహేళణ చేసిన వారికి ఈ ప్రాజెక్టు పూర్తి కావడం ఒక గుణపాఠం అని అన్నారు.ట్రయల్ రన్ విజయవంతం కావడంతో ప్రవహించే నీటిని చూస్తే తన కళ్ళలో ఆనందభాష్పాలు వచ్చాయని, ఎందుకంటే తన చిన్ననాటి కల నెరవేరిందని చెప్పారు.ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మా నకిరేకల్ నియోజకవర్గ ప్రాంత రైతులు ప్రజలు ఎల్లప్పుడు ఋణపడిఉంటారని అన్నారు.మొత్తం 700 కోట్ల అంచనాతో ప్రారంభమయిన ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటివరకు 64 శాతం (464 కోట్లతో ) పూర్తయ్యిందని, ప్రాజెక్టు పరిధిలోని కొన్ని పిల్లకాలువలు పూర్తిచేసేందుకు ప్రభుత్వం మరో రూ.50 కోట్లు మంజూరు చేయాలని కోరారు.అదే విధంగా మిగతా నిధులను కూడా త్వరలో ముఖ్యమంత్రితో చర్చించి మంజూరయ్యేలా కృషి చేస్తానని,ప్రాజెక్టును ఈ నెలాఖరుకల్లా ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామని పేర్కొన్నారు.ప్రాజెక్టును పూర్తి చేయకుంటే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని, పూర్తయితే ఇక్కడికి వచ్చే కృష్ణా జలాలతో రైతుల కాళ్ళు కడగుతానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం తనకు మరింత ఆనందం కలిగించిందని అన్నారు.

**అంబరాన్నంటిన సంబరాలు.....**

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రాజెక్టుల పక్షపాతి అని , బ్రాహ్మణ వెల్లెంల ఉదయసముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి కావడంతో మరోసారి నిరూపణ అయ్యిందని మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.శనివారం ప్రాజెక్టు ట్రయల్ రన్ విజయవంతం కావడంతో రైతులతో కలిసి స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యను తన చేతులపై ఎత్తుకుని ఆనందాన్ని వ్యక్తం చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది.ఒక మండల ప్రజాప్రతినిధి ఈ విధంగా ఎమ్మెల్యేను భుజాలపై ఎత్తుకోవడంలో ఈ ప్రాంత ప్రజల ఆనందం , ఆకాంక్షలు తెలుస్తున్నాయి. రైతులు, గ్రామస్తులు అందరి సంబరాలు అంబరాన్నంటాయి.బిఆర్ఎస్ కేసీఆర్ నాయకత్వం పట్ల నినాదాలు చేసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, చిరుమర్తి యాదయ్య, నాయకులు దుబ్బాక శ్రీధర్ , యానాల అశోక్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, వాజిద్ అలీ, చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్, మండల యువజన అధ్యక్షుడు పుల్లెంల వెంకట్, పట్టణ యువజనశాఖ అధ్యక్షుడు నడిపల్లి మహేశ్, రాగిరి శివశంకర్, మట్టిపల్లి రాజు, బొబ్బిలి శ్రవణ్, .జనిగె నాగరాజు తదితర నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ 19వ వార్డు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

చౌటుప్పల్, మే 6 (ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని 19వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ వార్డుకు చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం శనివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి విన్నవించారు. వార్డు పైభాగంలో గ్రామానికి చెందిన ఊర చెరువు ఉంటుందని, చెరువు అలుగునీరు, జాలు రావడంతో వార్డుల్లో పలు కాలనీల్లో ప్రజలు ఇబ్బందులకు గురైతున్నారన్నారు. వార్డులో నెలకొన్న సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, బొడ్డు అంజిరెడ్డి, గుర్రం నర్సింహా, అన్నెమోని వెంకటేశం, పాండు, వర్కాల ప్రసాద్, కిష్టయ్య, వెంకటేశం, నర్సింహా, కృష్ణ, మునుకుంట్ల జంగయ్యగౌడ్,నర్సింహా, తదితరులున్నారు.

## చౌటుప్పల్ ఇంచార్జీ జడ్జీకి ఘనంగా వీడ్కోలు

చౌటుప్పల్, మే 6 (ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని జూనియర్ సివిల్ కోర్టు ఇంచార్జీ జడ్జీగా విధులు నిర్వహించిన ఎస్.చందనను చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా వీడ్కోలు వేడుకలను నిర్వహించారు. పూలువాలు వేసి తస్కరించారు. గత 8 నెలలుగా అందించిన న్యాయ సేవలను ప్రతి ఒక్కరు కొనియాడుతూ ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా నూతనంగా జడ్జీగా బాధ్యతలు స్వీకరించిన తాడూరు మహంతీ వైష్ణవి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, సహాయ కార్యదర్శి జెల్లా రమేష్, కోశాధికారి పి.మహిపాల్‌రెడ్డి, ప్రతినిధులు జక్కర్తి శేకర్, ఆలె స్వాతి, న్యాయవాదులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, తడక మోహన్, బదుగు శ్రీకాంత్, మక్తాల్ నర్సిహా, శ్రీశైలం, ఎండి.ఖయ్యూం పాషా, వాసు, భాస్కర్, అయోధ్య, రాఘవేంద్ర, సత్యనారాయణ, వెంకటేశం తదితరులున్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల దీక్షలకు బిజెవైఎం నాయకుల సంఘీభావం

చౌటుప్పల్, మే 6 (ప్రభాతవార్త




చౌటుప్పల్ మండలంలో పనిచేస్తున్న జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్దీకణకై గత 8 రోజులుగా చేపట్టిన దీక్షలకు శనివారం బిజెవైఎం నాయకులు మునగాల రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ప్రొబేషన్ పీరియడ్ దాటినప్పటికీ ప్రభుత్వం వారిని రెగ్యూలరైజ్ చేయకుండా దాటవేసే ధోరణితో పనిచేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, బిజెవైఎం నాయకులు పబ్బు వంశీ, సందగళ్ల కిరణ్, నిరంజన్‌రెడ్డి, ప్రవీణ్, కృష్ణ తదితరులున్నారు.

# ప్రియాంక గాంధీ సభను జయప్రదం చేయండి

చౌటుప్పల్, మే 6 (ప్రభాతవార్త

సరూర్ నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న నిరుద్యోగ నిరసన ర్యాలీ సభకు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ హాజరౌతున్నారని, అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలి వచ్చి జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ ఇంచార్జీ పాల్వాయి స్రవంతిరెడ్డి, టి.పిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేతలు పిలుపునిచ్చారు. శనివారం విలేకర్లతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 ఏళ్ల కాలంలో నిరుద్యోగులను నిత్యం మోసగిస్తుందన్నారు. ఈ నెల 8న సరూర్ నగర్‌లో నిర్వహించే సభకు అధిక సంఖ్యలో యువజనులు, కాంగ్రెస్ శ్రేణులు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ రామచంద్రం, మాజీ ఎంపిటిసి మల్కాపురం నర్సింహా, సామకూర రాజయ్య, చెరుకు లింగస్వామి, ఏసుదాసు, దయాకర్‌రెడ్డి, వర్కాల రాము, ఊదరి శ్యామ్, కడెం లింగస్వామి, పార శ్యామ్, ఎండి.వసీం, తోర్పునూరి శ్రీకాంత్ తదితరులున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

చౌటుప్పల్, (ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట గ్రామంలోని మసీదు వద్ద శనివారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులకు లభ్యమైంది. ఇన్స్ పెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మసీదు సమీపంలో సుమారు 45 నుంచి 50 ఏళ్ల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతికి గల కారణాలు తెలియరాలేదు. మృతుని ఆచూకీ తెలిసిన వారు వెంటనే తమకు తెలియపర్చాలని ఆయన కోరారు. మృతదేహాన్ని మార్చురీకి తరలించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## బీబీనగర్‌లో ఇంటింటికి సిపిఐ ప్రచారం

బీబీనగర్, మే 6 (ప్రభాతవార్త



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ నిరంతర పోరాటం చేస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్ అన్నారు. సిపిఐ ఇంటింటి ప్రచారంలో భాగంగా శనివారం మండల కేంద్రంతో పాటు బ్రాహ్మణపల్లి , చిన్నరావులపల్లి, రాఘవాపురం గ్రామాల్లో బిజెపికి హటావో.. దేశం బచావో అనే నినాదంతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కాశపాక దయాకర్, గోలకొండ ధర్మయ్య, కోరె సాయికుమార్, మేకల రమేష్, కోరె మంగమ్మ, కాశపాక ప్రసన్న తదితరులున్నారు.

## మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

బీబీనగర్, మే 6 (ప్రభాతవార్త



మేడే వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 7న భువనగిరిలో నిర్వహించే ముగింపు సభల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు కోరారు. శనివారం బీబీనగర్ మండల కేంద్రంలో కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేస్తూ మాట్లాతడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేట్ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నారని, కార్మికులకు కనీస వేతనాలను అందించడం లేదన్నారు. కార్మిక చట్టాలను అమలు చేయడం లేదని, 1886లో చికాగో నగరంలో అమెరికా దేశంలో పోరాడి సాధించుకున్న 8 గంటల పనిదినాన్ని రద్దు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. అధిక సంఖ్యలో కార్మికులు తరలి వచ్చి ముగింపు వేడుకలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు పొట్ట యాదమ్మ, భవాని, సుధాకర్, ఎల్లేశం తదితరులున్నారు.

## స్పార్కిల్స్ వేసవి శిక్షణ ముగింపు వేడుకలు

బీబీనగర్, మే 6 (ప్రభాతవార్త



బీబీనగర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపల్ కల్పన అధ్యక్షతన స్పార్కిల్స్ వేసవి శిక్షణా శిబిరం ముంగిపు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడుతూ గత నెల 22 నుంచి 15 రోజుల పాటు స్పార్కిల్స్ వేసవి శిబిరంలో విద్యార్థ ఉథలు నేర్చుకున్న పెయింటింగ్స్, నృత్య ప్రదర్శన, నాటక ప్రదర్శన చాలా అద్భుతంగా ఉన్నాయన్నారు. యాదాద్రి రీజియన్‌లో గల 9 పాఠశాలల నుంచి 180 మంది విద్యార్థులు శిక్షణ పూర్తి చేసుకున్నారు. విద్యార్థి దశలోనే అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ కో-ఆర్డినేటర్ ఎన్.రజని, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్, డిసిఒ నర్సింహాచారి, ప్రిన్సిపల్ శ్రీరాం శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## రాచొకండకు పూర్వ వైభవం

### శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య పుష్పగిరి మహా సంస్థానం శ్రీ విద్యా శంకరాభారతీ మహాస్వామి

సంస్థాన్‌నారాయణపురం, మే 6 (ప్రభాతవార్త

రాచకొండకు పూర్వ వైభవం రావడం ఖాయమని శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థానం శ్రీ విద్యా శంకరాభారతీ మహాస్వామి అన్నారు. శనివారం రాచకొండలో శ్రీ లక్ష్మీనర్సింహస్వామి జయంతిని పురస్కరించుకుని శ్రీ విద్య శంక భారతీ మహా స్వామి రాచకొండలోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు శ్రీ నారసింహా మహామంత్ర హోమం, స్వామి వారికి అభిషేకం, పూర్ణాహుతి, ప్రసాదం వితరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిత్యం నియమ నిష్టతో నియమాలచే భగవంతున్ని ఆరాదించా లన్నారు. ఏమాత్రం పొరపాటు చేసినా భగవంతుడు క్షమించడన్నారు. మాజీ జెడ్పీటిసి బోల్ల శివశంకర్ దంపతులు, పద్మశ్రీ అవార్డు గ్రహిత గజం గోవర్దన్, రాచకొండ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బద్దుల కృష్ణ కుమార్, నూరవల్లి వెంకటేశం, కడారి అంజిరెడ్డి, ఎలిమినేటి శ్రీనివాస్, విడెం సాయికుమార్, ఆలయ పూజిరి లక్ష్మణాచర్యులు, సలాం, లవ్లీ, సూరెపల్లి వెంకటేశం, నిమ్మల నగేష్, రమాదేవి, పాల్గొన్నారు.

## టెన్త్‌క్లాస్ మెమో పోయినది

చిలువేరు సురేష్, తండ్రి లక్ష్మయ్య, గ్రామం దోనిపాముల, మండలం చండూరుకు చెందిన పదవ తరగతి ఒరిజినల్ మెమో (రోల్ నెంబర్ 092730 3935) పోయినది. దోనిపాముల నుండి సురేష్ తన సొంత బైక్‌పై చండూరుకు వస్తుండగా చండూరులో పోయినది. దొరికిన వారు 9390334788 నెంబర్‌కు తెలపగలరని కోరడమైనది.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

కోదాడ రూరల్, మే 6 (ప్రభాతవార్త)
దేశంలో ఎక్కడా లేని విధంగా జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని ఏఆర్ఏఆర్ ఫంక్షన్ హాల్లో కోదాడ నియోజకవర్గ స్థాయిలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం విషయంలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్ అన్నారు. సమగ్రమైన సమాచారంతో, వాస్తవికతతో కూడిన వార్తలకు ఆదరణ, గుర్తింపు లభిస్తుందన్నారు. జర్నలిజం ఉద్యోగం కాదు సామాజిక బాధ్యత అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 20 వేల మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించామన్నారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించినందున సీఎం కెసిఆర్ ప్రెస్ అకాడమీకి రూ. 42 కోట్ల సంక్షేమ నిధులు ఇచ్చారని, 90 శాతం జర్నలిస్టులు మధ్యతరగతి వారు, ఆర్థిక స్థోమత లేని వారు ఉన్నందున కోదాడ నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని, అప్పుడే జర్నలిస్టులకు గౌరవం పెరుగుతుందన్నారు. సామాజిక మార్పుకు నాంది జర్నలిస్టులు అన్నారు. అనంతరం జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షుడు వజ్జె వీరయ్య వివాహ



వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పడిశాల రఘు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్, ఐజేయు జిల్లా అధ్యక్షుడు వజ్జె వీరయ్య, హరికిషన్, బంకా వెంకటరత్నం, వంగవీటి శ్రీనివాసరావు, తోటపల్లి నాగరాజు, కుడుముల సైదులు, చెరుకుపల్లి శ్రీకాంత్, తంగెళ్లపల్లి లక్ష్మణ్, నజీర్, గంధం వెంకటనారాయణ, చింతలపాటి సురేష్, చీమ చంద్రశేఖర్, గోపాలకృష్ణ, శ్రీహరి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన కటకం మల్లేశం



ఆలేరు, మే 6, (ప్రభాతవార్త):
ఆలేరు మండల కేంద్రంలో కొలనుపాక గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం అధ్యక్షులు కటకం మల్లేశం, మండల ఉపాధ్యక్షులు అంకం రాజు ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేస్తున్న దేశ అభివృద్ధిని మరియు ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితునై బీజేపీ పార్టీలో చేరానని అన్నారు. ఆలేరు గడ్డపైన కాషాయం జెండా ఎగరడానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల అధ్యక్షులు దూసరి రాఘవేంద్ర, జిల్లా నాయకులు ఆలేరు పట్టణ, రూరల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీ పార్కు ఆధునికీకరణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

కోదాడ టౌన్, మే 6 (ప్రభాతవార్త)
కోదాడ పురపాలక సంఘం పరిధిలో ఉన్నటువంటి గాంధీ పార్కు ఆధునికీకరణ పనులను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీ పార్కులో చేపట్టిన ఆధునికీకరణ పనులు వేగవంతం చేసి సత్వరమే పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చివరి దశకు చేరిన వివిధ పనుల



వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాంధీ పార్కు స్థలాన్ని మహిళలు, చిన్నారుల కోసం ప్రత్యేక పార్కుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ పార్కులో చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులు, వృద్ధులు కాసేపు కూర్చుని సేద తీరేలా బల్లలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చుట్టూరా వాకింగ్ ట్రాక్, ఆహ్లాదానిచ్చే మొక్కలు, పచ్చని గార్డెనింగ్‌తో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. త్వరలోనే పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టి సుశీల రాజు, డీతు పిచ్చయ్య, శేఖర్, దొంగరి బాబు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి



మోతె, మే 6, (ప్రభాతవార్త):
జూనియర్ పంచాయితీ కార్యదర్శుల ప్రధాన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యదర్శులు చేపట్టిన నిరసన దీక్ష 9వ రోజుకు చేరుకుంది. పార్టీ తరపున సంఘీభావం, ప్రకటించి నాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఉద్యోగ కాలపరిమితి పూర్తయిన తర్వాత కూడా వారిని పర్మినెంట్ ఉద్యోగులుగా చేయకపోవడం బాధాకరమన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని, సీనియర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. 317 జీవో వలన నష్టపోయిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీ కార్యదర్శి విధుల్లో లేకపోతే గ్రామ పంచాయితీ పాలన సక్రమంగా ఉండదన్నారు. కావున ప్రభుత్వం తక్షణమే జూనియర్ పంచాయితీ కార్యదర్శులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మోతె మండల కార్యదర్శి ముల్కూరి గోపాల్‌రెడ్డి, సీపీఎం మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు, నాగం మల్లయ్య, ఐద్వా మండల నాయకురాలు ములుకూరి మణెమ్మ, డివైఎఫ్ మండల నాయకులు ఎం. సాగర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు సంఘం మండల అధ్యక్షులు సోందు, ఉపాధ్యక్షులు నగేష్, కార్యవర్గ సభ్యులు సంపత్, సతీష్, పూర్ణ చందర్, మురళి, మౌనిక, సింధు, కవిత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు



అనంతగిరి, మే 6 (ప్రభాతవార్త)
మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో శనివారం ఉపాధి హామీ కూలీలకు ఎస్‌బిఐ వారి సౌజన్యంతో విడ్స్ నిర్వహణలో భాగంగా ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంతగిరి ఎస్‌బిఐ ఫీల్డ్ ఆఫీసర్ వరుణ్ గాంధీ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత వలన కలిగే ప్రయోజనాలు, ఖర్చుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కుటుంబంలో బడ్జెట్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, బ్యాంకుల్లో పొదుపు చేయడం వలన కలిగే ప్రయోజనాలను, బ్యాంకులు అందిస్తున్న వివిధ సేవల గురించి వివరించారు. బ్యాంకుల్లో పొదుపు చేయడం ద్వారా ఎటువంటి లబ్ధి పొందవచ్చు. వివిధ రకాల బ్యాంకు పథకాలు, జన్‌ధన్ యోజన, క్రెడిట్, ఎటిఎం వినియోగం, ప్రధాన మంత్రి జీవనజ్యోతి, సురక్షా భీమా, సుకన్య సమృద్ధి యోజన పథకాలు, రూపే కార్డు వినియోగం, అంబుడ్స్‌మన్ పథకం, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నర్మద, చింతకుంట్ల సతీష్, చిలుముల అశోక్, గ్రామ ప్రజలు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# ఎర్రవరం వాసికి డాక్టరేట్

కోదాడ రూరల్, మే 6 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని ఎర్రవరం గ్రామానికి చెందిన షేక్ హసన్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో తమిళనాడులో అలగప్ప విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసి టాప్‌టెన్ ర్యాంకు సాధించారు. నాలుగు సంవత్సరాల పాటు ఎఫెక్ట్స్ ఆఫ్ ఏరోబిక్ సర్క్యూ ట్రైనింగ్ అండ్ సస్పెన్షన్ ట్రైనింగ్ సెలెక్టెడ్ పర్ఫార్మెన్స్ పారామీటర్ ఆఫ్ సీనియర్ అథ్లెటిక్స్ టాపిక్ మీద నాలుగు సంవత్సరాలు పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. పిహెచ్‌డి సాధించేందుకు సహకరించిన కుటుంబ సభ్యులు, మిత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# కార్యదర్శుల సర్వీస్ క్రమబద్ధీకరించాలి

నడిగూడెం, మే 6 (ప్రభాతవార్త)
జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శుల సర్వీస్‌ను వెంటనే క్రమబద్ధీకరించాలని బిజెపి వాణిజ్య సెల్ జిల్లా కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు అన్నారు. తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న కార్యదర్శుల సమ్మెను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. గ్రామాల్లో విలువైన సేవలందిస్తున్న కార్యదర్శుల సమస్యను పరిష్కరించకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం సరైంది కాదన్నారు. చాలీచాలని వేతనాలతో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి సమ్మెకు బిజెపి సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. వారి సమ్మెకు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం వెంటనే సర్వీస్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో

# పెండింగ్ కేసులను త్వరితగతిన



# పరిష్కరించేందుకు కృషి

కోదాడ టౌన్, మే 6 (ప్రభాతవార్త)
కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని బదిలీపై వచ్చిన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె. భవ్య తెలిపారు. కోదాడ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అడిషనల్ జడ్జిగా తన పరిధిలోని కేసులను త్వరగా పరిష్కరిస్తానని తెలిపారు. న్యాయవాదులు, సిబ్బంది సహకారంతో విధులను నిర్వర్తించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జునరావు, ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాస్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి సాధు శరత్‌బాబు, కోశాధికారి జానిపాషా, క్రీడా కార్యదర్శి అర్వపల్లి పవన్,

# ఎస్సీల వర్గీకరణ పట్ల తమ వైఖరి తెలపాలి



శాలిగౌరారం 06 (ప్రభాతవార్త)
ఎస్సీల వర్గీకరణ పట్ల తమ వైఖరి తెలియజేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా కందుకూరి సోమన్న మాదిగ అన్నారు. శనివారం సిఎంఆర్ గార్డెన్‌లో నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి బోడ సునీల్ మాదిగ అధ్యక్షతన జరిగిన తుంగతుర్తి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ విధానంతో ఎస్సీలలోని మెజారిటీ జనాభా కలిగినటువంటి కులాలకు అన్యాయం జరుగుతుంటే సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ డిమాండ్ పట్ల ఎస్సీల పార్టీ బహుజనుల పార్టీ అని చెప్పుకునే బిఎస్పీ ఎస్సీ వర్గీకరణపై తమ స్పష్టమైన వైఖరిని చెప్పకపోవడం సరికాదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం గత 29 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుదీర్ఘ ఉద్యమాలు నడిపిస్తున్న వర్గీకరణ ఉద్యమానికి దేశంలో ఉన్న అన్ని రాజకీయ వివిధ పార్టీలు వర్గీకరణకు మద్దతు తెలిపి మాతో కలిసి పని చేస్తుంటే బిఎస్పీ మాత్రం ఎస్సీల వర్గీకరణపై ఎటు మాట్లాడకుండా ద్వంద వైఖరితో వ్యవహరిస్తుందని అన్నారు. ఈ నెల 7న జరిగే తెలంగాణ భరోసా సభలో బిఎస్పీ అధినేత్రి ఎస్సీ వర్గీకరణ విషయంలో స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి సైదులు, ఎంఎస్‌పి ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు కందుకూరి శ్రీను, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు దాసు, శ్రవణ్, సోమయ్య, వెంకన్న, ప్రదీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తానూర్‌లో రెండవరోజు పల్లె పల్లెకు బీజేపీ కార్యక్రమం

## - రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే : మోహన్‌రావు పటేల్

ముధోల్, ప్రభాతవార్త :



తానూర్ మండలంలో ముధోల్ నియోజకవర్గ బీజేపీ నాయకులు మోహన్‌రావు పటేల్ ఆధ్వర్యంలో పల్లె పల్లెకు బీజేపీ, గడప గడపకు మోహన్‌రావు పటేల్ కార్యక్రమం కొనసాగుతుంది. శనివారం తానూర్ మండలంలోని తొండాల, జౌల(బి) గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌రావు పటేల్ నాయకులతో కలిసి ఆయా గ్రామాల్లో బీజేపీ జెండాలను ఎగురవేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను మోహన్‌రావు పటేల్‌కు వివరించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని భరోసానిచ్చారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, కౌన్సిలర్లు దిలీప్, ముధోల్ మాజీ ఎంపిపి జాదవ్ సుభాష్ పటేల్, మాజీ సింగిల్ విండో చైర్మెన్ డి.శ్రీనివాస్, కమలాకర్, హన్మంత్ పటేల్, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వరమ్మ వర్ధంతిన ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



సాయిరాం భగవాన్ శ్రీ సత్యసాయి దివ్య ఆశీస్సులతో భగవాన్ మాతృమూర్తి ఈశ్వరమ్మ వర్ధంతి సందర్భంగా సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం రోజు ప్రభుత్వ మెటర్నిటి ఆసుపత్రిలో రోగులకు పంపడ్లు పంపిణీ చేయడం జరిగిందని సంస్థ మహిళా సేవాదళ్ సభ్యులచే మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తదుపరి నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న చలివేంద్రం నందు దాదాపు 500 మందికి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎనిమిది మంది మహిళా సేవాదళ్ సభ్యులు, 8 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బుద్ధపౌర్ణమి వేడుకలు

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం రాత్రి బుద్ధ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నాగార్జున నగర్, బుద్ధ నగర్, నాగసేన్ నగర్, యశ్వంత్ నగర్‌లోని నలంద బుద్ధ విహార్ కమిటి ఆధ్వర్యంలో విశ్వజ్ఞాన సంపన్నుడు గౌతమ బుద్ధుని 2567వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గౌతమ బుద్ధుడి చిత్రపటానికి పూలమాలలు వేసి దీపదూప పూజలు చేశారు. ఈ సందర్భంగా నలంద బుద్ధ విహార్ కమిటి సభ్యులు మాట్లాడుతూ శాంతి, అహింస, కరుణ, మైత్రి మార్గం చూపిన బుద్ధుడి బోధనలు అనుసరించాలన్నారు. యువత సన్మార్గంలో నడుచుకున్నప్పుడే వ్యక్తిగతంగా, సామాజికంగా అభివృద్ధి సాధ్యమని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బౌద్ధ ఉపాసకులు, నలంద బుద్ధ విహార్ కమిటి సభ్యులు, యువకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## మక్కల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్ నాయక్

పెంబి, ప్రభాతవార్త :



పెంబి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్ నాయక్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కజొన్న రైతులు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన వ్యక్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులని నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మెన్ పుప్పాల శంకర్, మాజీ ఎంపిటిసి ఆరె రాజేంధర్, విలాస్, గాండ్ల శంకర్, సొన్న రాజేంధర్, కో ఆప్షన్ మెంబర్ మతిన్, సుధాకర్, అశోక్, మండల రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల కోటి సెల్ఫీ కార్యక్రమం



నిర్మల్ ప్రతినిధి, ప్రభాతవార్త :

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తి కేంద్ర ప్రభుత్వ మహిళా లబ్ధిదారులతో కోటి సెల్ఫీల కార్యక్రమాన్ని గురువారం రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ పట్టణంలోని మహాలక్ష్మి వాడలో, దిలావర్‌పూర్ మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలో లబ్ధిదారులతో, లక్ష్మణచాంద మండలంలోని లక్ష్మణచాంద గ్రామంలో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వివరించడం జరిగింది. అలాగే సెల్ఫీ కార్యక్రమం నిర్వహించి నరేంద్రమోడీ యాప్‌లో అప్‌లోడ్ చేయడం జరిగిందని తెలిపారు.

## సమ్మెకు సంఘీభావం తెలిపిన బీజేపీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి అన్నారు. నర్సాపూర్(జి) మండల కేంద్రంలో తెలంగాణ ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెకు శనివారం రోజు బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామన్న సీఎం కేసీఆర్ మాట తప్పారని విమర్శించారు. ఐకేపీ వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరారు. ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇందులో మండల అధ్యక్షులు అర్జున్‌సింగ్, జిల్లా కార్యదర్శి రాజేంధర్ తదితరులు ఉన్నారు.

## భారతీయ జనతా పార్టీలో పెరుగుతున్న చేరికలు

సారంగాపూర్, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీలోచేరికల పర్వం కొనసాగుతుంది. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గొడిసెరా గ్రామానికి చెందిన సూర్య నారాయణ బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కరిపెల విలాస్, నాయకులు అయిండ్ల మధు, దొడ్డికింది ముత్యంరెడ్డి, సత్యం చంద్రకాంత్, సిద్దాపూర్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బాసర అమ్మవారి ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు

ముధోల్, ప్రభాతవార్త :



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి శనివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమ్మవారికి శేష వస్త్రాన్ని అందజేశారు. వీరివెంట భైంసా ఇంచార్జి న్యాయమూర్తి తిజిన్ సింగ్, ఏఎస్పీ కాంతిలాల్ సుభాష్ పాటిల్, ఆర్డీవో రవికుమార్, తహసిల్దార్ నారాయణ, ఎస్సైలు, పోలీసులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## విద్యుత్ ప్రమాదాలను నియంత్రించాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

భద్రతా నియమాలను పాటిస్తూ విద్యుత్ ప్రమాదాలను నియంత్రించాలని మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని విద్యుత్‌శాఖ కార్యాలయంలో శనివారం రోజు విద్యుత్ భద్రత వారోత్సవాల పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఈశ్వర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల కారణంగా తీగలు తెగిపోవడం, స్థంభాలు విరిగిపడిపోవడం వంటి లోపాలు ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, వినియోగదారులు భద్రతా ప్రమాణాలు పాటిస్తే వాటిని అరికట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ జయవంత్ చౌహాన్, తదితరులు పాల్గొన్నారు.



# రైతులు అధైర్యపడవద్దు ..

**-తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**

**-మిల్లర్లు ధాన్యం దిగుమతిలో ఎటువంటి జాప్యం చేయరాదు**

**-జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసులు రెడ్డి**



*భువనగిరి, ప్రభాతవార్త ::*

యాదాద్రి భువనగిరి జిల్లా యాసంగి 2022 -23 ధాన్యం కొనుగోళ్ళ తీరుపై చర్చించుకునేందుకు అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.శ్రీనివాస్‌రెడ్డి రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రైస్ మిల్లర్లు తగినంత మంది హమాలీలను ఏర్పాటు చేసుకుని, ధాన్యం దిగుమతిలో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎత్తుకుండా తగు మౌళిక సదుపాయాలు కల్పించాలని, కొనుగోలు కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం తడిసిన రైతులు అధైర్యపడవద్దని ప్రతి గింజ కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు ధాన్యమును ఆరబెట్టి, తూర్పార బట్టి తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలని సూచించారు. తూకం వేసిన వడ్లను వెంటనే కేటాయించిన మిల్లులకు రవాణా చేయాలని సూచించారు. మిల్లర్లు కూడా కొర్రీలు పెట్టకుండా, తరుగు తీయకుండా, జాప్యం లేకుండా దిగుమతి చేసుకుని జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపి కృష్ణ, డీఎస్‌వో శ్రీనివాస్‌రెడ్డితో సమావేశమై కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సీజన్ సజావుగా జరిగేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

**-సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ**

*భువనగిరి ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరిం చాలని సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ అన్నారు. భువనగిరి మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు మద్దతునిచ్చి మాట్లాడుతూ.. సెక్రటరీల యొక్క సకల సేవలను ప్రభుత్వం ఉపయోగంచుకుంటూ వారి పట్ల సవతి తల్లి ప్రేమ కనబరుస్తుందని వారన్నారు. ముగిసిన ప్రొబిషన్ పిరియడును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇచ్చిన జీవోకు కట్టుబడి వారిని క్రమబద్ధీకరించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరుపించుకోవాలన్నారు. ప్రాథమిక అవసరాలు తీరని రూ.15వేల జీతాలతో 50/60 కీలోమీటర్లు ప్రయాణం చేసి వారు విధులు నిర్వహిస్తున్న రెగ్యులరైజ్ చేయడంలో ప్రభుత్వం మూర్ఖంగా వ్యవహరిస్తుందన్నారు. 8 రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం వారిని చర్చలకు పిలవకపోవడం నియంతృత్వానికి నిదర్శనం అన్నారు. తక్షణమే చర్చలకు పిలిచి వారు పెట్టిన న్యాయమైన అన్ని డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం, మండల కమిటీ సభ్యులు సిల్వర్ ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు రాజు, సురేందర్‌రెడ్డి, మహేందర్, బూడిద వెంకటేష్, పద్మా రెడ్డి, అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

**- ఎంపిపి పద్మ సైదేశ్వరరావు**

*మేళ్ళచెరువు మే 6 ప్రభాతవార్త*



స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో శనివారం తమ న్యాయమైన కోర్కెలను అమలు చేయాలని నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామపంచాయి తీల జూనియర్ కార్యదర్శుల సమ్మెకు మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతి నిధులందరు మద్దతు తెలిపారు. సమ్మె శిబిరంలో పాలొ ్గన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వర రావు మాట్లాడుతూ గ్రామపంచాయితీల జూనియర్ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యదర్శులకు సంఘీభావం, మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అన్ని గ్రామ పంచాయితీల ప్రజాప్రతినిధులు కార్యదర్శులకు రూ.45వేల ఆర్థిక సహాయం అందజేశారు. జడ్‌పిటిసి చాగంరెడ్డి పద ్మగోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమణాలు పాటించాలి

**డిఆర్‌డిఓ కాళిందిని**

*కట్టంగూర్, మే 6 ప్రభాతవార్త*



కొనుగోలు కేంద్రాలలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి కాళిందిని పేర్కొన్నారు. శనివారం మండలంలోని కురుమర్తి గ్రామంలోగల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించారు.ఈసందర్భంగా ఆమె కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా డిఆర్‌డిఓ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులు ధాన్యాన్ని శుభ్రం చేసుకుని రావాలని, అకాల వర్షం నేపథ్యంలో ధాన్యం తడిసిన సందర్భంగా రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని తీసుకురావాలని, వర్షానికి ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని జాగ్రత్తపర్చుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పోరెండ్ల సునీత, ఎపిఎం చౌగోని వినోద, ఎపిఓ కడియం రాంమోహన్, సిసి కారింగు శంకర్, స్టేట్ రిసోర్స్ పర్సన్ చౌగోని స్వాతి, విఓఎ సాయి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ నాటికి నర్సరీలను సిద్ధంగా ఉంచాలి

**డిఆర్‌డిఓ కాళిందిని**

*కట్టంగూర్, మే 6 ప్రభాతవార్త*

మండలపరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలోని నర్సరీలలో జూన్‌లో జరిగే 9వ విడత హరితహారానికి సంబంధించి మొక్కలను సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి కాళిందిని సూచించారు. శనివారం ఆమె మండలంలోని కురుమర్తి గ్రామంలోని పల్లె ప్రకృతివనం,నర్సరీని ఎంపిడిఓ పోరెండ్ల సునీతతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఓ కాళిందిని మాట్లాడుతూ నర్సరీకి సంబంధించి మండలంలోని 22 గ్రామపంచాయతీలలో ఖాళీగావున్న స్థానంలో మొక్కలను షిఫ్టింగ్, గ్రేడింగ్ విధానంలో సరిచేయాలన్నారు. అదేవిధంగా ఉపాధిహామీ కూలీలకు సంబంధించి సగటును రూ.272లు పడే విధంగా సాంకేతిక సిబ్బంది సరైన కొలతలను పని ప్రదేశంలో ఇవ్వాలని ఎపిఓ కడియం రాంమోహన్‌కు సూచించారు. కూలీలకు ఎన్ఎంఎంఎస్(నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్) ద్వారా కూలీలకు హాజరు విధానాన్ని తప్పకుండా పాటించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశించారు. పల్లె ప్రకృతివనంలో పెరిగిన గడ్డిని తొలగించాలని ఆదేశించారు. ఎంపిడిఓ పోరెండ్ల సునీత, ఎపిఓ కడియం రాంమోహన్, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ భూషణ్‌గౌడ్,ఈసి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన అంబోజు అనిల్‌కుమార్

**-అభినందించిన డీసీపీ రమేష్‌చంద్ర**

*భువనగిరి, ప్రభాతవార్త :*




సీఏఆర్ భువనగిరి హెడ్ క్వార్టర్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న అంబోజు అనిల్ కుమార్ ఈ నెల 12 నుండి 20 వరకు సౌత్ కొరియాలో జరిగే ఏషియన్ పసిఫిక్ మాస్టర్ గేమ్స్ -2023 అంతర్జాతీయ పోటీలలో పాల్గొంటున్న సందర్భంగా యాదాద్రి డీసీపీ రమేష్‌చంద్రను శనివారం కలిసి ఆశీస్సులు కోరారు. ఈ సందర్భంగా డీసీపీ రమేష్‌చంద్ర మాట్లాడుతూ .. అంతర్జాతీయ క్రీడల్లో విజేతగా నిలిచి పోలీసు డిపార్ట్మెంట్‌కు, మన రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పోలీసు క్రీడాకారులకు పోలీసు డిపార్ట్మెంట్ ఎప్పుడు అండగా ఉండి ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. సౌత్ కొరియా పర్యటన విజయవంతం కావాలని ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సెక్యూరిటీ వింగ్ రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ ఏటిఎం లేక ప్రజల ఇక్కట్లు

*నేరేడుచర్లటౌన్ మే 6 ప్రభాతవార్త*




నేరేడుచర్లలో ఎస్‌బిఐ ఏటిఎం లేక ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. నేరేడుచర్ల ఎస్‌బిఐ శాఖలో గతంలో ఉన్న ఏటిఎం జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో ఏటిఎంను తొలగించారు. అప్పటి నుండి ఏటిఎం ఏర్పాటు చేయకపోవడంతో వినియోగదారులు అవస్థలకు గురవుతున్నారు. చిన్న మొత్తాలను తీసుకోవడానికి స్థానిక ఎస్‌బిఐ శాఖలోసిబ్బంది నగదు ఇవ్వకపోవడంతో వినియోగదారులు ఎస్‌బిఐ సర్వీస్‌సెంటర్‌ను ఆశ్రయించాల్సి వస్తుంది. నూతనంగా ఏటిఎం కార్డు పొందినవారు పిన్‌నెంబర్ తీసుకోలేకపోతున్నారు. గతంలో ఏటిఎం కార్డు ఉన్నవారు పిన్ నెంబర్‌ను మార్చులేకపోతున్నారు. ఇతర గ్రామాల నుండి వచ్చే వినియోగదారులు చిన్న మొత్తాలను తీసుకోలేకపోతున్నా రు. సర్వీస్ సెంటర్లకు వెళ్లలేకపోతున్నారు. అంతేగాకుండా ఈ రహదారి గుండా వెళ్లే ప్రయాణీకులు తమ అవస రాలకు ఏటిఎం ద్వారా నగదు పొందలేకపోతున్నారు. ఉన్నతాధికారులు గమనించి వెంటనే ఏటిఎంను ఏర్పాటు చే సి వినియోగదారుల ఇక్కట్లు తొలగించాలని కోరుతున్నారు.

**బ్యాంక్ మేనేజర్ వివరణ...**

తొలగించబడిన ఏటిఎం గురించి ఎస్‌బిఐ శాఖ మేనేజర్ ఫణికుమార్‌ను అడగా ్గ జాతీ య రహదారి పనుల్లో ఏటిఎంను తొలగించారని, నూతన ఏటిఎం ఏరా ్పటు కోసం భవన విస్తీర్ణానికి ఉన్నతాధికా రుల దృష్టికి తీసుకెళ్లామని అనుమతి రాగానే ఏర్పాటు చేస్తామన్నారు.

## వాసవి, వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

*నేరేడుచర్లటౌన్ మే 6 ప్రభాతవార్త*



వేసవికాలంలో దాహార్తిని తీర్చడం కోసం నేరేడుచర్ల వాసవి, వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో శనివారం స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త పొలిశెట్టి వినయ్ ధనలక్ష్మి కుమారుడు పొలిశెట్టి మనీష్ పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ కార్య క్రమాన్ని వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిణె అరుణకుమారి ప్రారంభించారు. సుమారు 200 లీటర్ల మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితాక్లబ్ అధ్యక్షులుకొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలతా కోటేశ్వరరావు, వనితాక్లబ్ ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి సంధ్య, కోశాధికారి ఈగా భాగ్యలక్ష్మి, ఊట్కూరు నటరాజ్, గరిణె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ జాతర

*దామరచర్ల మే 6 ప్రభాతవార్త*



దామరచర్ల మండలంలో ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది ఆనవాయితీగా నిర్వహించే జాతర మహోత్సవాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల అ నంతరం అమ్మవారి సిరిమానును గ్రామ వీధుల్లో మేళతాళాలతో భక్తుల జయ జయధ్వానాలతో, మహిళల కోలాట బృందాలతో డిజె మోతల మధ్య ఘనంగా నిర్వహించారు. భక్తులు తమ కానుకలను, మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు, కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు కె.శంకర్‌నాయక్, సామాజికవేత్త బత్తుల ల క్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## జాతరలు తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబాలు

*దామరచర్ల మే 6 ప్రభాతవార్త*



తెలంగాణ సంస క్రృతి సాంప్రదాయాలకు జాతరలు ప్రతిబింబాలని కాం గ్రెస్ సీనియర్‌నేత కుందూరు జానారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బంగారు మైసమ్మతల్లి జాతర ప్రారంభ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదికొకసారి ఆనవాయితీగా జరిగే జాతరల వలన ప్రజలల్లో ఆధ్యాత్మికచింతనతో పాటు సోదరభావం, ఐకమత ్యం పెరుగుతుందని, ఎలాంటి కల్మషం లేని పల్లె జీవనానికి జాతరలు ప్రతిబింబిస్తాయని అన్నారు. ఆలయ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. శుక్రవారం నూతనంగా ఎని న్నికైన దేవస్థానం పాలకవర్గాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కె.శంకర్‌నాయక్, ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, సర్పంచ్ జనార్దన్, పాచ్యునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన నాయకుని మృతి పట్ల సంతాపం


*నార్కట్‌పల్లి, మే 5 ప్రభాతవార్త*



ఇటీవలి మృతి చెందిన చౌడంపల్లి గ్రామ 6వ వార్డు సభ్యురాలు చెరుకుపల్లి ఎల్లమ్మ కుమారుడు యువజన నాయకుడు చెరుకుపల్లి రవి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఎంఆర్‌పిఎస్ నాయకులు పరామర్శించి రవి మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఎంఆర్‌పిఎస్ నాయకులు జిల్లా యువజన సంఘాల ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి నర్సింహ్మాలు వారిని పరామర్శించి ఏదార్చారు.వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చింత లక్ష్మణ్, డా॥ఎల్లాచారి, ఉదయ్, వెంకన్న, దూడల అంజయ్య, చెరుకుపల్లి బక్కయ్య, చెరుకుపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనే మానసిక ప్రశాంతత

*నార్కట్‌పల్లి, మే 5 ప్రభాతవార్త*



మానవాళికి సన్మార్గాన్ని చూసే ఆధ్యాత్మిక చేంతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని నకిరేకల్ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.శనివారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న ముత్యాలమ్మ గుడి శంకుస్థాపన కార్యక్రమాని ఇ ఆయన హాజరయి పూజలు నిర్వహించారు.గుడి నిర్మాణానికి తన వంతుగా పూర్తి సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.

## సూదిరెడ్డి పరామర్శ

*నార్కట్‌పల్లి, మే 5 ప్రభాతవార్త*



మండలం లోని తిరుమలగిరికి చెందిన బెల్లి లింగస్వామి ఇటీవలి కరెంటు షాక్‌కు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి శనివారం హైద్రాబాదులో ఆయనను పరిమర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయనకు రూ.10 వేల ఆర్థిక సహకారాన్ని అందజేశారు.

# బ్రహ్మోత్సవాలకు పోటెత్తిన భక్తులు

### భక్తి మేలవింపు,ఆధ్యంతం భక్తి పారవశ్యం

*త్రిపురారం,6మే,ప్రభాతవార్త:*



మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో శ్రీదేవిభూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం భక్తులు దేవాలయానికి పోటెత్తారు. భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. పరిసర గ్రామాలనుండి వచ్చిన భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.శ్రీమాన్ చెరుకుపల్లి కిరణ్ కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో అర్చకులు సంజయ్ త్రిపాఠి నేతృత్వంలోసుదర్శన నారసింహ హోమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి తమ మొక్కులు చెల్లించుకుని, ఆయురార్యోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన గ్రామోత్సవంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఆసినులను చేసి మంగళవాయిద్యాలు మధ్య పురవీధులలో ఊరేగించారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. పూజా కార్యక్రమంలో జెడ్‌పిటి ధనావత్ భారతి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ బాస్కర్ నాయక్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వదించారు. వారివెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమళ్ల బుచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

**ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి ప్రత్యేక పూజలు:**శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ కమిటి సభ్యులు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. వేదపండితులు ఎంసి కోటిరెడ్డికి వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఆయన వెంట బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మన్యం రంజిత్ యాదవ్, పాక్స్ చైర్మన్ కెవి.రామారావు, మూరినత భారత్‌రెడ్డి, అనుముల అనంతరెడ్డి, గజ్జెల నారాయణరెడ్డి, దనావత్ హర్యానాయక్, డీలర్ రాము నాయక్,కత్తి వెంకటేశ్వర్లు, సేవ్లా నాయక్, గుర్రంపోడ్ జెడ్‌పిటిసి గాలి రవికుమార్‌గౌడ్, బల్గూరి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## లారీ అదుపుతప్పి డ్రైవర్ క్లీనర్‌కు గాయాలు

*పెన్‌పహాడ్, మే 6, ప్రభాతవార్త:*

లారీ అదుపుతప్పి పల్టీ కొట్టి డ్రైవర్ క్లీనర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలో గాజుల మల్కాపురం గ్రామ శివారులో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. శనివారం ఏఎస్ఐ వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన టీఎస్ 08 యుఎఫ్ 7224 నెంబర్ గల లారిని డ్రైవర్ దోరేపల్లి రామకృష్ణ క్లినర్ ఇండ్ల దుర్గా ప్రసాద్‌తో కలిసి మునగాల మండలం గణపవరం గ్రామంలో మామిడి కాయల లోడు కోసం అతి వేగంగా అజగ్రత్తగా వాహనాన్ని నడుపుతుండగా అదుపు తప్పి పల్టీ కొట్టడంతో డ్రైవర్, క్లీనర్ కు తీవ్ర గాయాలు కాగా వెనుక నుండి మామిడి కాయల లోడు కోసం వస్తున్న మరో మనీ వాహనంలో చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా మామిడి వెంకన్నగౌడ్


*పెన్‌పహాడ్, మే 6, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అద్యక్షులు మామిడి వెంకన్న గౌడ్‌ను ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నియామక పత్రాన్ని అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకన్నగౌడ్ మాట్లాడుతూ తన ఎన్నిక పట్ల సహకరించిన జిల్లా, మండల స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొప్పుల వెనారెడ్డి, పోతు బాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు తూముల సురేస్‌రావు, మాదవి, సైదిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, దొంతగాని వెంకన్న, బచ్చలకూరి నరేస్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ నిరసన ర్యాలీ మరియు యువ సంఘర్షణ సభ విజయవంతం చేయండి

**నకిరేకల్, మే 06, ప్రభాతవార్త:** మే 8న హైద్రాబాద్ సరూర్ నగర్ గ్రౌండ్‌లో విద్యార్థులను నిరుద్యోగులను వంచిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం పై కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న యువ సంఘర్షణ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాల్గొంటున్న ఈ సభకు మన నాయకులు పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి మండలాల విద్యార్థులు, నిరుద్యోగ యువత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్ళు పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ కోరారు. నిరుద్యోగ యువకుల్లారా ఒకసారి ఆలోచించండి తెలంగాణ నిరుద్యోగ యువత మీద కెసిఆర్‌కి ఎంతప్రేమ ఉంటే మహారాష్ట్రలో ఒక కోన్‌కిస్కాగొట్టం గాడు ఉద్యోగం వదిలి బిఆర్ఎస్ పార్టీ చేరాడని అతని తీసుకొచ్చి తన ప్రైవేట్ సెక్రటరీగా పెట్టుకొని 1,50వేల జీతంగా మన యువతకు దక్కాల్సిన డబ్బును ఇస్తూ మన నిరుద్యోగ యువతని కించపరుస్తూ అవమాన పరుస్తున్న ఈ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి మీ వంతు సహాయ సహకారాలు అందించి కాంగ్రెస్ పార్టీ విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరుతున్నాం. వీరితోపాటు యం.డి. యూసుఫ్, చెనగోని రాజశేఖర్, నల్లగొండ మహేష్, నల్లగొండ సాయి, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్ స్థాయి వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక




**నకిరేకల్, మే6, ప్రభాతవార్త:** నేత పవర్‌లూమ్ వృత్తిదారులకు సరఫరా చేసే విద్యుత్ సామార్థ్యాన్ని 10హెచ్‌పి నుండి 15 హెచ్‌పి వరకు పెంచి యూనిట్ చార్జీని 4రూపాయల్లో 2 రూపాయల సబ్సిడీని కొనసాగించాలి నకిరేకల్ విద్యుత్ ఏ.ఈ ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక వద్ద ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి మాట్లాడుతూ లో ఓల్టేజి ఉన్న చోట డిఈఈ శంకర్, ఏ.డి.ఇ. రమణ, ఏ.ఈ.లు త్వరితగతిన అధనపు ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నందున రైతాంగం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాము. మంత్రి జగదీశ్వర్‌రెడ్డి వెంటనే పవర్‌లూమ్ కార్మికులకు ఇచ్చే విద్యుత్‌ను సబ్సిడీని అందేవిధంగా 10హెచ్‌పి నుండి 15హెచ్‌పికి పెంచాలి. వినియోగదారులు ఎదుర్కొనే సామూహిక సమస్యలన్నింటిని వ్యక్తి ఆర్థికంగా భరించేది కాకుండా డిపార్ట్‌మెంట్ భరించాలి. ఇళ్ళ నుండి వెళ్ళే మరియు వ్యవసాయ పంట కోసుకునేందుకు ఆటంకమైన విద్యుత్ లైన్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని , ప్రకృతి విలయాలు సంభవించినప్పుడు విద్యుత్ జాప్యం జరగవద్దు. వేదికకు విచ్చేసిన చైర్మన్‌కు వివిధ విద్యుత్ సమస్యలపై మెమోరెండమ్ అందజేశారు.

# 9వ రోజుకు చేరిన పంచాయితీ కార్యదర్శుల సమ్మె



**చిట్యాల, మే 6 ప్రభాతవార్త**

జూనియర్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని చేపట్టిన సమ్మె శనివారం 9వ రోజుకు చేరింది. సమ్మెకు సంఘీభావంగా ఎంపిపి కొలను సునీత వెంకటేశంగౌడ్ పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శులు గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల అమలులో మంచిగా పనిచేస్తున్నారని అభినందించారు. న్యాయబద్ధమైనటువంటి జూనియర్ పంచాయితీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ అంశంపై ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మం త్రి జగదీష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుంకెనపల్లి సర్పంచ్ కక్కిరేణి బొందయ్య, చిన్నకాపర్తి సర్పంచ్ బోయపల్లి వాణి శ్రీనివాస్, ఆరెగూడెం సర్పంచ్ లాలమ్మ స్వామి, ఎంపిటిసి దేవరపల్లి సత్తిరెడ్డి, పార్టీ కార్యకర్తలు, అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**చిట్యాల రూరల్, మే 6 ప్రభాతవార్త**

మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన పల్లపు ఇద్దయ్య శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ శనివారం ఇద్దయ్య నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుమారుడు ప్రశాంత్‌తో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాడ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం రూ. 5 వేలు నగదు ఆర్థిక సహాయంగా అందజేశారు. నివాళులర్పించిన వారిలో పల్లపు బుద్దుడు, మాస శ్రీనివాస్, గంజి గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

# కంఠమహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**ఆత్మకూర్‌ఎస్, మే 6, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మక్తా కొత్తగూడెం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబదేవిల కళ్యాణ మహోత్సవం గత మూడు రోజులుగా కొనసాగుతున్నాయి. శుక్రవారం రాత్రి కంఠమహేశ్వర స్వామి గుడి వద్దకు జలబిందెలతో అభిషేకం, శనివారం బోనాలను కంఠమహేశ్వర స్వామికి సమర్పించి రాత్రి కంఠ మహేశ్వరస్వామి సురమాంబ దేవిల కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద గౌడ్ కాసాని హన్మంతుగౌడ్, సొసైటీ అద్యక్షులు కాసాని సత్తయ్య, చామకురి ఉప్పలయ్య, వంగాల లింగయ్య, మట్టపల్లి లింగయ్య, చామకూరి మల్లయ్య, నందరపు పిచ్చయ్య, సోమగాని కంట్లం, మట్టపల్లి శ్రీను, లింగాల సైదులు, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# మోకాళ్లపై నిరసన తెలిపిన కార్యదర్శులు

పెన్‌పహాడ్, మే 6, ప్రభాతవార్త:

జూనియర్ పంచాయితీ కార్యదర్శ్వులు వారిని పర్మినెంట్ చేయాలని రాష్ట్ర సంఘం పిలుపు మేరకు చేపట్టిన నిరవదిక సమ్మె 9వ రోజుకు చేరుకోగా శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అద్యక్షులు దరావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి గ్రామాల్లో ప్రజలకు సేవ చేస్తూ గ్రామాల అబివృద్ధికి పాటుపడుతున్న తమను ప్రభుత్వం పర్మినెంట్ చెయ్యకుండా వెట్టి చాకిరి చేయిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతి యుతంగా సమ్మె చేస్తున్న తమ సమస్యలు ఇప్పటికైనా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు దివ్య బారతి, లావణ్య, కవిత, శ్రవణ్, రమేష్, చంద్రశేఖర్, అఖిల, సతీష్, జానీ, జార్జి, విజయ్, క్రిష్ణ, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ విజయపురి టౌన్ సిఐ, ఎస్ఐ బదిలీ

**నాగార్జునసాగర్, మే6, ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్ విజయపురిటౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిఐ నాగరాజు, ఎస్సై రాంబాబులు జిల్లా ఎస్పి ఉత్తర్వుల ఆదేశానుసారం సిఐ నల్లగొండ పిసిఆర్‌కు ఎస్సై నల్లగొండ డిసిఆర్‌బికి బదిలీపై వెళ్ళారు. నూతనంగా సిఐ భీసన్న ఎస్ఐ సురేష్‌లు విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్‌కు రానున్నారని అధికారులు సమాచారం ఇచ్చారు.

# పారిశుధ్య కార్మికుడి నిజాయితీ..

### -అభినందించిన వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి

**స్టేషన్‌ఘన్‌పూర్, మే6 ప్రభాతవార్త :**

మండలంలోని తాటికొం గ్రామంలో నిర్వహించిన శ్రీకనకదుర్గా అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన శుక్రవారం రోజున భక్తురాలు పండుగ లాస్య వేలికున్న బంగారు ఉంగరం గుడివద్ద పడిపోయింది. ఈ విషయాన్ని బాధితురాలు ఆలయ కమిటీకి తెలియచేయడం జరిగింది. ఈమేరకు పారిశుధ్య కార్మికుడైన మారపాక ఏలియా శనివారం గుడివద్ద చెత్తను ఊడుస్తున్న క్రమంలో ఆ బంగారు ఉంగరం ఏలియాకు దొరకకగా ఆలయ కమిటీకి అప్పగించాడు. కమిటీ సభ్యులు వెంటనే వైస్ ఎంపీపీ చల్ల సుధీర్‌రెడ్డిని పిలిపించి ఆయన చేతులమీదుగా బాధతురాలు లాస్యకు అందచేశారు. పారిశుధ్య కార్మికుడు మారపాక ఏలియా నిజాయితీకి మెచ్చిన వైస్‌ఎంపీపీ సుధీర్‌రెడ్డి అతడిని శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, మాజీ సర్పంచ్ సానాది సంధ్యారాణి రాజు, ఆలయ కమిటీ సభ్యులు పండుగ రాజేశ్వర్, బుచ్చయ్య, పర్శరాజు, నారబోయిన శ్రీనివాస్, రామాంజనేయులు,యూత్‌నాయకులు, పాలకుర్తి నాగరాజు, సట్ల భరత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కెసిఆర్‌తోనే సాధ్యం

**మాడ్గులపల్లి, మే 6 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి ముఖ్యమంత్రి కెసిఆర్‌తోనే సాధ్యమని, అభివృద్ధే ధ్యేయంగా కెసిఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుచేస్తూ అధిక నిధులు విడుదల చేస్తున్నారని ఎంఎల్‌సి ఎం.సి.కోటిరెడ్డి అన్నారు. మాడ్గులపల్లి మండలం కన్నెకల్ గ్రామపంచాయితీ పరిధిలో సిడిపి నిధులు రూ.పదిలక్షల వ్యయంతో నిర్మించే మట్టిరోడ్డు పనులకు శనివారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి ఎంసి కోటిరెడ్డి, కన్నెకల్ గ్రామంలో శ్రీపద్మనాభస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వమించి మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టిన పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డు, వైకుంఠదామాల వల్ల గ్రామాల రూపురేఖలు మారిపోయాయన్నారు. ఈక్యాక్రమంలో ఎంపిపి పోకల శ్రీవిద్యరాజు, జడ్‌పి కోఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, గుర్రంపోడు జడ్‌పిటిసి గాలి రవికుమార్‌గౌడ్, వెనిగడ్ల పిఎసిఎస్ ఛైర్మన్ కెవి రామారావు, బిఆర్‌ఎస్ రాష్ట్రనాయకులు మన్నెం రంజిత్‌యాదవ్, స్థానిక సర్పంచ్ కాటేపల్లి సరితవెంకన్న, ఎంపిటిసి మసిముక్కు రజితనరేందర్, సర్పంచ్ జొన్నలగడ్డ విజయ్ శ్రీనివాస ‾రెడ్డి, చింతరెడ్డి యాదగిరిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, నిడమనూరు సహకార సంఘం వైస్‌ఛైర్మన్ సురిగిరి శ్రీనివాసరెడ్డి, ముప్పారం మత్స్య శాఖ అధ్యక్షులు కోట్ల సైదులు, బిఆర్‌ఎస్ పార్టీ మండల మాజీ మండల అధ్యక్షులు పగిళ్ల సైదులు, బిసి సెల్ మండల అధ్యక్షుడు కాకునూరి వెంకన్నగౌడ్, మహిళా అధ్యక్షురాలు మారేపల్లి లక్ష్మీ, గ్రామశాఖ అధ్యక్షులు కొండల్, పెద్దికృపాకర్, రామాంజిరెడ్డి, పామనగుడ్ల శ్రీను, సైదులు, మాడ్గుల జాన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రాధమ్మ దశదినకర్మలో పాల్గొన్న సిదార్థ



**మాడ్గులపల్లి, మే 6 ప్రభాతవార్త**

మాడ్గులపల్లి మండలం పోరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పోరెడ్డి రాధమ్మ ఇటీవల మృతి చెందడం జరిగింది. శనివారం నిర్వహించిన రాధమ్మ దశదినకర్మలో యువనేత, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్దార్థ స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొని రాధమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు ఎండి మోసిన్‌అలీ, మాడ్గులపల్లి మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, గ్రామ సర్పంచ్ పోరెడ్డి కోటిరెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షులు బట్టు అర్జున్‌రెడ్డి, పోరెడ్డి వెంకటరెడ్డి, జూలకంటి సైదిరెడ్డి, యల్దండ లింగారెడ్డి, ఎండి షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

# మచ్చలేని మార్క్సిస్టు పురుషోత్తంరెడ్డి



**వేములపల్లి, మే 6 ప్రభాతవార్త**

మచ్చలేని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అమరజీవి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు మాలి పురుషోత్తంరెడ్డి అని ఆపార్టీ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు మిర్యాలగూడ మాజీ ఎంఎల్‌ఎ జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డిలు అన్నారు. శనివారం వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి అధ్యక్షత వహించగా నిర్వహించిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాజీ జడ్‌పిటిసి సభ్యులు మాలి పురుషోత్తంరెడ్డి ద్వితీయ వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని తోపుచర్ల ఫిర్కాలో కమ్యూనిస్టు పార్టీని బలోపేతంచేసి కమ్యూనిస్టు కంచుకోటలాగా మార్చిన మచ్చలేని మహాజననేత మాలి పురుషోత_ంరెడ్డి అన్నారు. నేటి కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు నాయకులు మాలి పురుషోత్తంరెడ్డి పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రజాపోరాటాలు నిర్వహించి పార్టీ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి వేములపల్లి మండలంలో తనదైన ముద్రవేసి మాలి పురుషోత్తంరెడ్డి హయాంలో నిర్వహించిన ప్రజా పోరాటాలు జరిగిన అభివృద్ధి పనులను గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, మల్లు గౌతమ్‌రెడ్డి, రెమిడాల పరశురాములు, రొండి శ్రీను, రాగిరెడ్డి మంగారెడ్డి, వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధనతోపాటు పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి బంధువులకు భోజన సదుపాయం



**మాడ్గులపల్లి, మే 6 ప్రభాతవార్త**

మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామానిచెందిన జరిగిన కేసాని జానమ్మ అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణుల ద్వారా విషయం తెలుసుకున్న ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్దార్థ శనివారం నిర్వహించిన జానమ్మ అంత్యక్రియలకు హాజరైన బంధువులు, కుటుంబ సభ్యులకు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజన సదుపాయం కల్పించారు.

## తడిసిన ధాన్యాన్ని బేషరతుగా కొనుగోలు చేయాలి: జూలకంటి రంగారెడ్డి



**మాడ్గులపల్లి, మే 6 ప్రభాతవార్త**

మండలంలోని పాములపాడు గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం మిర్యాలగూడ మాజీ ఎంఎల్‌ఎ జూలకంటి రంగారెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం కురిసిన అకాల వర్షాలతో రైతుల ధాన్యం బాగా తడిసిందని, దీంతో రైతులు బాగా నష్టపోతున్న పరిస్థితి ఉన్నందున తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని లారీల రవాణా సరిగ్గా లేక కూడా రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రతిరోజు ఇక్కడికి 4లారీలు వస్తే బాగుంటుందన్నారు. అధికారులు చొరవ తీసుకొని ధాన్యాన్ని త్వరితగతిన ఎగుమతి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డ సుధాకర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర సభ్యుడు డబ్బీకార్ మల్లేశం, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు పాల్వాయి రాంరెడ్డి, నాగమ్మ, రవీందర్ రెడ్డి, వెంకటరెడ్డి, రామచంద్ర, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడుతున్న మల్టిపర్పస్ వర్కర్‌పై చర్యలు తీసుకోవాలి

**పెన్‌పహాడ్, మే 6, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన మల్టిపర్పస్ వర్కర్ చెనగాని సతీష్ అవినీతికి పాల్పడుతున్నడని అతని పై చర్యలు తీసుకోవాలని గ్రామంలోని ఇండ్ల యజమానులు కోరుతున్నారు. సతీష్ ఇంటి పన్నుల పేరు చెప్పి అమాయకులు అయిన ప్రజల వద్ద పన్నులు వసూల్ చేసి అవినీతి పాల్పడడమే కాకుండా గ్రామస్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపించారు. వారి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన షేక్ మాలభి బర్త ఖాసీ, షేక్ జావిద్ తండ్రి షేక్ సైదా, షాక్ సొంటిబి వీరు వద్ద డిమాండ్ నోటీసు పేరుతో రసీదు ఇచ్చి ఇంటి పన్ను రసీదు ఇవ్వకుండా ఇదే ఇంటి పన్ను రసీదు అని ప్రజలకు మాటలు చెప్పి సుమారు రూ.1500 సోమ్ము చేసుకుని గ్రామ పంచాయితీలో జమ చేయకుండా సొంత అవసరాలకు వాడుకుంటునట్లుగా తెలిపారు. అవినీతికి పాల్పడుతున్న సతీష్‌పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.

## హజ్ యాత్రికులు సమయాన్ని ప్రార్థనల్లో గడపాలి



**వేములపల్లి, మే 6 ప్రభాతవార్త**

పవిత్రమైన హజ్ యాత్రికులు తమపూర్తి సమయాన్ని ప్రార్థనల్లోనే గడపాలని ముఫ్తీ మజ్హారుద్దీన్ ఖాస్మీ కోరారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని మస్జిద్ ఎ అరాఫత్‌లో హజ్ సొసైటీ ఆధ్వర్యంలో 2023 హజ్ యాత్రికులకు నిర్వహించిన తొలివిడత శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హజ్ యాత్ర విహార యాత్ర కాదన్న విషయాన్ని గమనంలోకి తీసుకుని విలువైన సమయాన్ని నమాజులలో, అల్లాహ్ స్మరణలో నిబద్ధతతో గడపాలని కోరారు. ఇస్లాం పునాదులతో ఒకటైన హజ్ ఆర్థిక స్థోమత కలిగిన ప్రతి ముస్లిం తప్పనిసరిగా హజ్ యాత్ర చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మౌలానా మగ్దూం, మౌలానా ముహమ్మద్ వలీయుల్లా, ముఫ్తీ మహ్మద్ ఇమ్రాన్, సొసైటీ కార్యదర్శి అర్షద్ ఖాన్, సీనియర్ పాత్రికేయులు ఖాజా హమీదుద్దీన్, ఎండి అస్లాం, అయ్యుబ్ ఖాన్, ఎండి రఫి తదితరులు పాల్గొన్నారు.

# వివోఏల నిరవధిక సమ్మె

## బతుకమ్మతో నిరసన తెలిపిన వివోఏలు

**చండూరు,6మే,ప్రభాతవార్త:**

చండూరు మండలంలో వివోఏల నిరవధిక సమ్మె శనివారం 20వ రోజుకు చేరగా, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో మాబతుకుల్లో వెలుగేది ఉయ్యాలో అంటూ బతుకమ్మ ఆడి తమ నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని అన్నారు. గ్రామాలలో ఇప్పటికే మహిళాసంఘాలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఇప్పటికైనా ఆలోచించి ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్, వివోఏల మండల అధ్యక్షులు వడనబోయిన యాదగిరి, మండల కార్యదర్శి అహల్య,



పెండ్యాల లలిత, ఆవుల సులోచన, మాదగోని అరుణ, కారింగు వెంకటమ్మ, చెరుపల్లి విజయలక్ష్మి, సరికొండ లింగయ్య, గుడిసె కవిత, దోనాల కరుణ , లెంకల రాణి, బోయపల్లి అమృత, జక్కలి యాదమ్మ, నారపాక నిర్మల, జెట్టి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపిన అఖిలపక్ష నాయకులు

**తుంగతుర్తి 06 ప్రభాతవార్త**

తుంగతుర్తి మండల పరిషత్ కార్యాలయం ముందు గత తొమ్మిది రోజులుగా పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు జగదీష్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు అఖిలపక్ష పార్టీ నాయకులు శనివారం సంఘీభావం తెలిపారు. ముందుగా కార్యదర్శులు బోనాలతో ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద గల ముత్యాలమ్మ తల్లికి సమర్పించారు. ఈ సంఘీభావానికి బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు హాజరై మాట్లాడుతూ జెపిఎస్‌లవి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దేశ స్థాయిలో గ్రామాలకు గుర్తింపు తెచ్చిన ఘనత గ్రామపంచాయతీ కార్యదర్శులదని దేశ స్థాయిలో గ్రామాలకు అవార్డులు తెచ్చిన పంచాయతీ కార్యదర్శులపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజా హక్కుల కోసం పోరాడుతున్న ప్రశ్నించే గొంతుకలను అణగదొక్కడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. ప్రొబేషనరి కాలం పూర్తయిన కూడా వీరికి న్యాయం చేయకపోవడం సిగ్గుచేటని న్యాయ బద్దమైన హక్కులు వారివని జెపిఎస్‌లను రెగ్యులరైజేషన్ చేయాలన్నారు. బంగారు తెలంగాణ



కాదు బతుకు మెతుకుల తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ప్రభుత్వం మెడలు వంచైనా సరే గ్రామపంచాయతీ కార్యదర్శులకు అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో న్యాయం జరిగేలా చూస్తామన్నారు. అనంతరం వంటవార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య, బిఎస్‌పి పార్టీ జిల్లా అధ్యక్షులు బుడిగే మల్లేష్ యాదవ్, సిపిఎం జిల్లా నాయకులు బుర్ర శ్రీనివాస్, పల్లా సుదర్శన్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా, బిఎస్‌పి జిల్లా కోశాధికారి దాసరి శ్రీను, వివిధ పార్టీల మండల అధ్యక్షులు గోవర్ధన్, మహేందర్, నవీన్, నాయకులు అంతయ్య, అజయ్, లక్ష్మణ్, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ కార్యదర్శులు తదిరులు పాల్గొన్నారు.

# పంచాయితి కార్యదర్శుల నిరవదిక సమ్మె

## మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు

**చందంపేట,6మే,ప్రభాతవార్త:**

నేరేడుగొమ్ము మండలకేంద్రంలో జూనియర్ పంచాయితి కార్యదర్శులు చేస్తున్న శాంతియుత నిరవధిక సమ్మెకు మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బుగ్గతండా సర్పంచ్ పాపనాయక్ మాట్లాడుతూ 4సంవత్సరాలనుండి జూనియర్ పంచాయితి కార్యదర్శులను రెగ్యులర్ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని అన్నారు. గత 9రోజులనుండి వారు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని అన్నారు. కాంగ్రెస్



పార్టీ సర్పంచులు 40వేల రూపాయల ఆర్థిక సహాయం పంచాయితి కార్యదర్శులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఇస్లావత్ శభాష్‌లాల్, రవీందర్,కేతావత్ గణేష్, పంచాయితి కార్యదర్శులు శైలేందం, బాలరాజ్, ముత్యాలు, బాలకృష్ణ, నిరంజన్, సలీమ్, శ్రీను , పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ హనుమాన్ చాలీసా పారాయణం చేయాలి

**చింతపల్లి,6మే,ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ హనుమాన్ చాలీసా పారాయణం చేయాలని,హిందూ ఐక్యతను చాటాలని విశ్వహిందూ పరిషత్,బజరంగ్‌దళ్ నాయకులు అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో శనివారం హనుమాన్ ప్రాంగణంలో విశ్వహిందూ పరిషత్,బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమంలోభాగంగా ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకాలు, సిందూర అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు, హైందవసోదరులు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం గావించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి విశ్వహిందూ పరిషత్ కన్వీనర్ గంట జగదీష్,,బజరంగ్‌దళ్ కన్వీనర్ సోమరాజు, ప్రదీప్ కుమార్, గ్రామ సర్పంచ్ యాదగిరి హైందవ నాయకులు ఊరె శ్రీనివాస్, చనమోని రాములు, వెన్నం శేఖర్, బొడ్డు మహేష్ , మోర వెంకటరమణ, గజ్జ



అభినవ్, గోవింద ప్రసాద్, కొప్పుల శ్రీను,యాచారపు ఆం జనేయులు, పాలకూర రాజు, కంచుకట్ల వినోద్, కొప్పుల నరేష్,తాళ్లపల్లి చంద్రశేఖర్, కొప్పెర శంకర్, సోమరాజు సాయి, రవి, వెంకటేశ్ ,హనుమాన్ భక్తులు, శివ భక్తులు ,హిందూ నాయకులు , ౦ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన యంసి కోటిరెడ్డి

**పెద్దవూర, మే 6 ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం కోమటికుంటతండా గ్రామపంచాయతీ పరిధి ఎర్రగుంటతండాలో ముడావత్ కోట్యానాయక్ కుమారుడు కిషన్‌నాయక్-సావిత్రి గార్ల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యంసి కోటిరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు గుర్రంపోడు జడ్పీటిసి గాలి రవికుమార్‌గౌడ్, వెనిగండ్ల పిఏసి చైర్మన్ రామారావు, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్, పెద్దవూర ఎంపిపి చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, తిరుమలగిరిసాగర్ మండలం ఎంపిపి భగవాన్‌నాయక్, పెద్దవూర సర్పంచ్



నడ్డి లింగయ్యయాదవ్, కెకెతండా సర్పంచ్ శంకర్‌నాయక్, జిల్లా బిఆర్ఎస్ నాయకులు రమావత్ రవికుమార్‌నాయక్, గుర్రంపోడు మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బలు ్గరి నగేష్‌గౌడ్, బిఆర్ఎస్ విద్యార్థి నాయకులు రవికుమార్‌నాయక్, చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భరోసా సభను విజయవంతం చేయాలి

**తుంగతుర్తి 06 ప్రభాతవార్త**



సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే భరోసా సభను జయప్రదం చేయాలని బిఎస్‌పి పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ కో ఆర్డినేటర్ దాసరి శ్రీను అన్నారు. శనివారం మండల కేంద్రంలో బిఎస్‌పి మండల కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ పోస్టరు ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ సభ బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా బిఎస్‌పి జాతీయ అధ్యక్షురాలు బెహన్ జి కుమారి మాయావతి హాజరవుతున్నారని అన్నారు. కావున బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలైన శ్రామికులు, విద్యార్థులు, మేధావులు, యువత ఈ సభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఎన్నో ఏళ్లుగా జరుగుతున్న ఈ రాజకీయ ఆర్థిక దోపిడికి ప్రధాన సమస్య రాజకీయాలే, ఇంతటి ప్రాధాన్యత ఉన్న రాజకీయాల్లో అన్ని వర్గాల ప్రజలు ప్రాతినిధ్యం జనాభా ధమాషా ప్రకారం అధికార విభజన జరగాలని అన్నారు. భారతదేశంలో పోరాటట చేస్తున్న ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు. మన తెలంగాణలో డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగే ఈ ఆధిపత్య వర్గాల రాజకీయాల నుండి విముక్తి కొరకై ఓటు చైతన్యం ఓటు ప్రాధాన్యత తెలుసుకోవడానికైన ప్రజలు తప్పక ఈ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిఎస్‌పి మండల పార్టీ అధ్యక్షులు కొండగడుపుల నవీన్, చెరుకుపల్లి లక్ష్మణ్, కోటి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీల ఎన్నిక

**నాగారం 06 ప్రభాతవార్త**



బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీలను వర్ధమానుకోట గ్రామంలో శనివారం తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం నాగారం మండల అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి ఆధ్వర్యంలో బూత్ కమిటీల ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యానాల రాంరెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షుడు ఈదుల కిరణ్, గ్రామశాఖ అధ్యక్షుడు ఎల్లయ్య, సర్పంచ్ శోభ లింగమల్లు, ఎంపిటిసి స్వప్న, అంజి, నాయకులు యాదగిరి, శంకర్, పద్మారావు, నారాయణ, శేఖర్, నాగయ్య, పరుశరాములు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ నిరుద్యోగ సభను విజయవంతం చేయాలి

**నాగారం 06 ప్రభాతవార్త**



ఈ నెల 8న సరూర్‌నగర్‌లో జరిగే నిరుద్యోగ నిరసన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా వస్తున్న ప్రియాంక గాంధీ సభను కాంగ్రెస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు షేక్ హుస్సేన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో పేపర్ లీకేజీ కావడంతో విద్యార్థులు నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారికి భరోసా కల్పించడానికి ప్రియాంక గాంధీ సభను ఏర్పాటు చేశారని అన్నారు. వరంగల్ డిక్లరేషన్ తరహాలో యూత్ డిక్లరేషన్ ఇవ్వడానికి ప్రియాంక గాంధీ వస్తున్నారని యువకులు, నిరుద్యోగులు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. నిరుద్యోగుల తరపున పోరాటం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని సూచించారు. యువకులు కార్యకర్తలు, అభిమానులు నిరుద్యోగులు సభను విజయవంతం చేయాలని కోరారు.

## సమ్మెలో పాల్గొన్న కార్యదర్శులు

నాగారం 06 (ప్రభాతవార్త



పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ 9వ రోజు తుంగతుర్తి నియోజకవర్గంలో వంటవార్పు కార్యక్రమాన్ని చేపట్టి మండలంలో పనిచేస్తున్న జూనియర్ మరియు ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా చూడాలని ముత్యాలమ్మ వారికి బోనం సమర్పించి అమ్మవారిని కోరనైనది. ఈ కార్యక్రమంలో నాగారం మండల పంచాయతీ కార్యదర్శులు అరుణ్, శోభన్, వీరేందర్, సతీష్, శ్రీనివాస్, జిందగిరి, వెంకటేష్, శివ, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై మాయావతి వైఖరి స్పష్టం చేయాలి

కోదాడ రూరల్, మే 6 (ప్రభాతవార్త



బిఎస్పీ అధినేత్రి మాయావతి ఎస్సీ వర్గీకరణపై తన వైఖరిని స్పష్టం చేయాలని ఎంఎస్‌పి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏపూరి రాజు మాదిగ, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము, విహెచ్‌పిఎస్ కర్ల విజయరావులు అన్నారు. శనివారం స్థానిక ఎంఎస్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీల్లో ఎవరి జనాభా ఎంత ఉందో వారికి అంత వాటా ఉండాలనేది కాన్షీరాం సిద్ధాంతమని, ఆ సిద్ధాంతానికి బహుజన సమాజ్ పార్టీ కట్టుబడి ఉంటే మాయావతి ఈ నెల 7న హైద్రాబాద్‌లో జరుగుతున్న బిఎస్పీ పార్టీ తెలంగాణ భరోసా సభలో తక్షణమే ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. మాయావతి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విషయంలో దాటవేత ధోరణి అవలంభిస్తే చారిత్రక ద్రోహం చేసిన పార్టీగా భావిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా మాయావతి ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ విషయంపై దృష్టిసారించాలన్నారు. రిజర్వేషన్ల విషయంలో సరైన నిర్ణయం తీసుకోకపోతే తెలంగాణలో బిఎస్పీ పార్టీని మాదిగలను దూరం చేసుకున్న పార్టీగా మిగిలిపోతుందన్నారు. ఈ సమావేశంలో ఎంఎస్ఎఫ్ నియోజకవర్గ ఇంచార్జి కుక్కల కృష్ణ, నాయకులు వడ్డేపల్లి రామకృష్ణ, వల్లపట్ల వంశీ, ఇటుకల రమేష్, కిన్నెర రవి, నాగిళ్ల వెంకటేష్, ఇటికల నాగరాజు, బ్రహ్మం, షారుఖ్ పాల్గొన్నారు.

## కుంటలో పడి మహిళ మృతి

మునగాల, మే 6 (ప్రభాతవార్త



కుంటలో పడి మతి స్థిమితం లేని మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రేపాల గ్రామ శివారులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని నర్సింహులగూడెంకు చెందిన ఎస్కె కాశమ్మ(65) గత కొద్ది రోజులుగా మతి స్థిమితం లేక గ్రామాల్లో తిరుగుతూ జీవనం కొనసాగించేదని, ఈ క్రమంలో మతి స్థిమితం లేని ఆమె ఒక్కసారిగా రేపాల గ్రామ శివారులోని కుంటలో జారి పడిపోయినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. కుంటలో పడి మతిస్థిమితం లేని మహిళ మృతి చెందిన సోషల్ మీడియాలో వైరల్ కావడంతో గుర్తించిన బంధువులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంప్రదించి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఎస్ఐ లోకేష్ యాదవ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పంచాయతీ కార్యదర్శుల జీవితాలతో ఆడుకుంటున్న ప్రభుత్వం

తుర్కపల్లి, (ప్రభాతవార్త :

పంచాయతీ కార్యదర్శుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటుందని కార్యదర్శుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టీ.శ్రీనివాస్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. విధి నిర్వహణలో చనిపోయిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూనియర్, ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులను క్రమబద్ధీకరించేంతవరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు లాలయ్య, వెంకటేష్, సాయికుమార్, మధు,



కొండయ్య, బాలరాజ్, అల్తాఫ్, ఆంజనేయులు, సందీప్‌రెడ్డి, అరుణ్, చంద్రమౌళి, మహేష్, నాగరాజు, మణిప్రసాద్, శిరీష, సుప్రజ, రోజ, తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయంగా గులాం హుస్సేన్ అంత్యక్రియలు

రాజాపేట (ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ సీనియర్ హిందీ పండిట్ ఎండి.గులాం హుస్సేన్ అంత్యక్రియలు శనివారం సాంప్రదాయంగా జరిగాయి. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన మరణించగా స్వగ్రామమైన రాజాపేటలో బంధువులు, కుటుంబ సభ్యులు, ఆప్తులు, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు గులాం హుస్సేన్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## చల్లూరులో ఘనంగా దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట

రాజాపేట (ప్రభాతవార్త:



మండలంలోని చల్లూరు గ్రామంలో శనివారం దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం పూజా కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా సాంప్రదాయబద్ధంగా జరిగింది. శనివారం అశేష భక్త జన సమూహం మధ్య ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం గ్రామంలోని సామూహికంగా బోనాలు సమర్పించుకున్నారను. డప్పు చప్పులు, నృత్యాలు చేస్తూ అన్ని కులాల వారు బోనమెత్తి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయం పచ్చని తోరణాలు, విద్యుత్తు దీపాలు, పూలమాలలతో అలంకరించబడింది. ఆదివారం సామూహిక వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా బొడ్రాయి, నాభిశిల ప్రతిష్ట

ఆత్మకూరు, (ప్రభాతవార్త :

మండల కేంద్రంలో గత వారం రోజుల నుండి బొడ్రాయి ప్రతిష్ట గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం భక్తజన సందోహాల మధ్య ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన గద్దెపై బొడ్రాయి నాభిశిలను గ్రామప్రజలు, భక్తులు జనసందోహాల నడుమ వేదమంత్రోచ్చరణలతో ఘనంగా ప్రతిష్టించారు. గ్రామదేవతలను కూడా ఆనందోత్సాహాలతో పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ





కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం, జడ్పీటీసీ కె.నరేందర్‌గుప్తా, బీజేపీ రాష్ట్ర నాయకులు కాసం వెంకటేశ్వర్లు, సూదగాని హరిశంకర్‌గౌడ్, సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాసా కవితా ఇంద్రారెడ్డి, అఖిలపక్ష నాయకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజుకు చేరుకున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

తుర్కపల్లి (ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల సమ్మె శనివారంతో రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంతవరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు పల్లెపాటి లక్ష్మీనరసింహ, రాజు, శ్రీశైలం, మల్లేశం, స్వామి గౌడ్, కృష్ణ, శేఖర్, ప్రశాంతి, భూక్య బాలాజీ, మహేష్, గౌరయ్య, యాదిరెడ్డి, కర్ణాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్ళి యువకుడు మృతి

తుర్కపల్లి, (ప్రభాతవార్త :

ఈతకు వెళ్ళి యువకుడు మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన శివరాత్రి ప్రభాకర్ హైదరాబాద్‌లో కూలీ చేస్తూ జీవనం సాగించేవాడు. రెండు రోజుల క్రితం గ్రామానికి కుటుంబ సమేతంగా వచ్చారు. శనివారం ఉదయం అతని రెండవ కుమారుడైన శివరాత్రి నరేష్ (20) స్నేహితులతో కలిసి ఈతకు వెళ్ళాడు. అక్కడ ఈత



రాకపోవడంతో బావిలో మునిగి చనిపోయాడు. ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామస్తులు పోలీసు వారికి సమాచారం అందించడంతో గ్రామస్తులు, పోలీసులు సహాయంతో చర్యలు చేపట్టి మృతదేహాన్ని బయటకు తీశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాఘవేందర్‌గౌడ్ తెలిపారు. సంఘటన స్థలానికి సీఐ సురేందర్‌రెడ్డి కూడా హాజరయ్యారు. నరేష్ మృతి చెందడంతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

# ముమ్మరంగా మేడే వారోత్సవాలు



మోత్కూరు, ప్రభాతవార్త :

సీపీఐ(ఎం) పాటిమట్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో మేడే వారోత్సవాలలో భాగంగా శనివారం కార్యకర్తలంతా గ్రామం వీధులలో ఊరేగింపుగా బయలుదేరి సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు వనం శాంతకుమార్ చేత జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సీపీయం పార్టీ గ్రామశాఖ కార్యదర్శి రాచకొండ కనకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వి.శాంతికుమారి మాట్లాడుతూ .. పాటిమట్ల గ్రామంలో 1946 నుండి ఊరు ఊరంతా కమ్యూనిస్టులకు నిలయం అని, పాత తరం నాయకుల పోరాటాల ఫలితంగా ఎన్నో గ్రామం సమస్యలను అదిగమించి పరిష్కరించుకున్నామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో అన్ని పార్టీల సహకారంతో గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం కైవసం చేసుకోవడానికి సర్వ శక్తుల ఒడ్డి గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, సీపీఐ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, శాఖ కార్యదర్శి రాచకొండ సుధాకర్, బండి రవి, మెతుకు సాయిలు, సోమయ్య, సాంబయ్య, మెతుకు అంజయ్య, రసూల్, సుగుణమ్మ, రాములమ్మ, మెతుకు సత్తమ్మ, దొండ రాములు, సత్తమ్మ, ఇస్తారి, యాదగిరి, కురిమేటి యాదమ్మ, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



కార్యక్రమంలో రైతులు పిట్టల చంద్రయ్య, అంతటి పరమేష్, గంటేపాక నర్సమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు, ప్రభాతవార్త :

ఐకేపీ కేంద్రాలలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘం మండల నాయకులు దడిపల్లి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం పాలడుగు ఐకేపీ కేంద్రంలో తడిసిన, మొలకెత్తిన, ధాన్యన్ని పరిశీలించిన ఆనంతరం ఆయన మాట్లాడుతూ .. సకాలంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో, కొనుగోలు కేంద్రాలలో రైతులు తెచ్చిన ధాన్యం అకాల వర్షాలకు తడిసి మొలకెత్తిందని అన్నారు. రైతులకు టార్ఫర్లు అందించకపోవడం, ఐకేపీ కేంద్రాలలో ధాన్యం నిల్వలకు అనుకూలమైన స్థలం లేకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసిందని, ప్రభుత్వమే బాధ్యత వహించి తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. కొనుగోలులో జాప్యం లేకుండా గోనె సంచులు, లారీల కొరత లేకుండా కొనుగోళ్ళు వేగవంతం చేయాలని కోరారు. ఈ

# టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి ఔదార్యం

## -మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మండల పరిధిలోని దత్తప్పగూడెం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొనగిరి యాదయ్య రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి వారి పార్ధివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాయప్ప, ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు చేడే అంబేద్కర్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మందుల సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు గుండా శ్రీను, పావిరాల రాంబాబు, శివ, నరేష్, చిప్పలపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసి సమ్మెను విరమింపజేయాలి



గుండాల, ప్రభాతవార్త :

ప్రొబేషన్ కాలం ముగిసినందున జూనియర్, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరూజ్ చేసి వారి న్యాయమైన డిమాండ్‌లపై సానుకూలంగా స్పందించి సమ్మెను విరమింపజేయాలని సీపీయం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గుండాల మండల కేంద్రంలో 9వ రోజు సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె శిభిరంలో పాల్గొని సీపీయం గుండాల మండల కమిటీ పక్షాన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ .. రాష్ట్రం వ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 2019 ఏప్రిల్ నుండి వివిధ గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్నారన్నారు. నోటిఫికేషన్ ప్రకారం వీరి ప్రొబేషన్ కాలం ఏప్రిల్ 2022 నాటికి పూర్తయ్యిందని, అయినా మరొక్క సంవత్సరం పెంచుతూ ప్రభుత్వం జీవో నెంబర్ 26ను తీసుకొచ్చిందన్నారు. ఈ గడువు కూడా 11 ఏప్రిల్ 2023తో ముగిసిందని, తెలంగాణలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ వ్యవస్థ ఉండకూడదన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వీరి నాలుగేళ్ళ ప్రొబేషన్ గడువు పూర్తియినప్పటికి రెగ్యులరైజ్ చేయకపోవడం బాధాకరం అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని అమలు చేస్తూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడం వల్ల జాతీయ స్థాయిలో వివిధ అనేక అవార్డులు వచ్చాయని గుర్తుచేశారు. స్థానిక సంస్థల్లో ఇంతటి ప్రాధాన్యత కలిగిన వీరి న్యాయమైన డిమాండ్‌లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి గత 9 రోజులుగా చేస్తున్న సమ్మెను విరమింపజేయాలని సిపిఎం గుండాల మండల కమిటీ పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పెట్రోల్ బంక్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

కోదాడ టౌన్, మే 6 ప్రభాతవార్త



పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సూర్యాపేట జిల్లా పోలీస్ పెట్రోల్ బంక్‌ను శనివారం జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ప్రజలకు, వినియోగదారులకు నాణ్యమైన ఇంధనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సిఐలు ఆంజనేయులు, వీరరాఘవులు, ఆర్ఐ, ఎంటివో శ్రీనివాస్, ఆర్ఎస్ఐ సాయిరాం, ఎస్ఐలు సాయిప్రశాంత్, రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

మునగాల, మే 6 ప్రభాతవార్త

ఐకెపి కేంద్రాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్‌కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మొద్దులచెరువు వద్ద ఐకెపి కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని శనివారం పరిశీలించి మాట్లాడారు. అకాల వర్షం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆరబెట్టిన ధాన్యం సైతం వర్షంలో తడిచిపోయాయన్నారు. ఐకెపి కేంద్రాల వద్ద కాంటాలు కాకపోవడం, లారీలు రాకపోవడంతోనే ఇటువంటి దుస్థితి నెలకొందన్నారు. వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఇబ్బందులు తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గట్టయ్య, కాసర్ల శ్రీనివాసరావు, గంగుల హరిబాబు, గన్నా రవి, గోదేశి నాగేశ్వరరావు, పాలపాటి ప్రవీణ్‌కుమార్, రైతులు రవి తదితరులు పాల్గొన్నారు.

# జీపీ కార్యదర్శుల సమ్మెకు మద్దతు తెలిపిన బీర్ల అయిలయ్య


ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :



ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జేపీఎస్ అండ్ ఓపీఎస్‌లను రెగ్యులర్ చేయాలని 9వ రోజు శాంతి యుత నిరవధిక సమ్మెకు ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం, జడ్పీటీసీ సభ్యులు కొడిత్యల నరేందర్‌గుప్తా, ఖప్రైపల్లి ఎంపీటీసీ సభ్యులు మార్యల వెంకటేశ్వర్లు, తిమ్మాపురం సర్పంచ్ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దులు, అంజయ్య, పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ట్రాలీ చోరీ

అడ్డగూడూరు, ప్రభాతవార్త :



మండలం కేంద్రానికి చెందిన మోతుకు భూపాల్ మంగళవారం రోజున త వ్యవసాయ బావి వద్ద తన ట్రాక్టర్‌ను పెట్టగా ఆ ట్రాక్టర్ డబ్బాను మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించడని జరిగిందని శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా సమాచారం తెలిసిన వారు 8374397156,9398148306ల నెంబర్‌లకు గానీ, పోలీసులకు కానీ ఫోన్ చెప్పాల్సిందిగా కోరారు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బొమ్మలరామారం ప్రభాతవార్త:



పూర్వ విద్యార్థుల సమ్మేళనం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 1994-1995 పూర్వ విద్యార్థుల సమ్మేళనం మండల కేంద్రంలో శనివారం నిర్వహించారు. కొన్ని సంవత్సరాల తరువాత స్నేహితులు కలుసుకొని ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఇలాంటి సమ్మేళనం చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలగౌని కరుణాకర్ గౌడ్, రామిడి కూచిరెడ్డి, బోనం కుర మల్లేశం, దాసరి బాల్‌రెడ్డి, రామిడి వెంకట్‌రామ్‌రెడ్డి, పగిడిపల్లి రమేష్, ఎలబోయిన హరిశంకర్, ఆంజనేయులు, హరిత, భాగ్యలక్ష్మి, సుజాత, లలిత, విజయ, విమల, సునీత తదితర విద్యార్థులు పాల్గొన్నారు

## గొర్రెల పెంపకంతో కుటుంబ అభివృద్ధి

బొమ్మలరామారం, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం గొర్రెల పెంపకం దారుల అభివృద్ధి పథకం లబ్ధిదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల నరసయ్య హాజరై మాట్లాడుతూ .. గొర్రెల పెంపకం దారులందరూ కేసిఆర్ ప్రవేశపెట్టిన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెండవ విడతలో యూనిట్ కాస్ట్ ఒక లక్ష 75 వేలకు పెంచడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఏరువా హేమంత్‌రెడ్డి, సర్పంచ్ బట్కేర్ బీరప్ప, ఎంపీటీసీ సరిత, పశువైద్యాధికారి హాజీపూర్, ఉపసర్పంచ్ బాలరాజు, రాసాల మల్లేష్‌యాదవ్, తుంగని భాష, అన్ని సొసైటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్షే

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



రాచకొండ కమీషనరేట్ యాదాద్రి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే.శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రిలో మద్యం సేవించి వాహనం నడుపుతు యాదాద్రి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన వ్యక్తులకు శనివారం ఆలేరు జెఎఫ్‌సీఎం కోర్టు జరిమానాలు విధించడం జరిగింది. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. 48 మందికి కేవలం రూ.2వేలు జరిమానా విధించారు. 27 మందికి రూ.2వేలు జరిమానాతోపాటు ఒక రోజు జైలు శిక్ష విధించారు. ఆరుగురికి రూ.2వేలు జరిమానాతోపాటు రెండు రోజులు జైలు శిక్ష విధించారు. ఒకరికి రూ.2వేలు జరిమానాతోపాటు నాలుగు రోజులు జైలు శిక్ష విధించారు. మొత్తం జరిమానా రూ.1,64,000. వీటిలో టువీలర్ వాహనాలు 35, త్రివీలర్ వాహనాలు 5, ఫోర్ వీలర్ వాహనాలు 42 ఉన్నాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినప్పుడు మద్యం సేవించి వాహనం నడిపిన వారిని వారి అనుచరులను ఉద్దేశించి డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగించడం జరిగింది. అడిషనల్ ఇన్స్పెక్టర్ యాదగిరి, ఎస్ఐలు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, రాజు, శివకుమార్, మహేష్, సిబ్బంది ఈ డ్రైవ్‌లో పాల్గొన్నారు.

## దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఎస్ఐ వెంకన్నకు సన్మానం

బొమ్మలరామారం ప్రభాతవార్త:



మండల దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఎస్ఐ వెంకన్నకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ చరిత్రలో ఎక్కువ రోజులు పనిచేసిన ఎస్ఐలలో వెంకన్న రెండో స్థానంలో నిలిచారని అందుకు ఆయన చేసిన సేవలే నిదర్శనం అన్నారు. కుల మతాలకతీతంగా, శాంతి భద్రతల విషయంలో పార్టీలకతీతంగా, అన్ని వర్గాలకు ఒకే రకమైన సేవలు అందించారని కొనియాడారు. అనేక కేసుల్లో కౌన్సిలింగ్ ద్వారా చాలా సమస్యలను పరిష్కరించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. చట్టాలను అమలు చేయడంలో ఎనలేని కృషి చేశారని, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎక్కడ రాజీ పడలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైలారం జంగయ్య, పరె వెంకటేష్, మైలారం రామకృష్ణ, పరిద ప్రదీప్‌కుమార్, బొర్ర నర్సింహ్మ, ఊట్ల రాంబాబు, మైలారం నర్సింహ్మ, మైలారం సుదర్శన్, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## 9వ రోజుకు చేరిన పంచాయతీ కార్యదర్శుల సమ్మె

గుండాల ప్రభాతవార్త:




జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని, 4 సంవత్సరాల శిక్షణ కాలాన్ని సర్వీస్‌గా పరిగణించాలని కోరుతూ ఎంపీపీ కార్యాలయ ఆవరణలో శనివారం శాంతియుత నిరవధిక సమ్మె 9వ రోజు దిగారు. సమ్మెలో భాగంగా ఎంపీపీ కార్యాలయ ఆవరణంలో శ్రమదానం, గోరింటాకు ప్రదర్శనతో నిరసనలు తెలిపారు. సమ్మెకు సంఘీభావం మండల ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మద్దతు తెలిపారు. మద్దెపురం రాజు మాట్లాడుతూ.. వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి పనికి గ్రామకార్యదర్శులు ముందుండి పని చేయడం వల్ల గ్రామాల అభివృద్ధి బాట పట్టాయని, వారి సేవలు గుర్తిస్తూ వెంటనే రెగ్యులర్ చేయాలని, కేంద్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక అలవెన్స్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసచారి, ఎం.రాజు, డి.రాజు, బాలలక్ష్మి, ప్రియాంక, విజయ, సరిత, సైదులు, జి.రమేష్, నూరోద్దీన్, మధు, మౌనిక, నాగరాజు, రామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని సోమవారం గ్రామంలో కల్లు గీత కార్మికులకు ఐదు లక్షల ప్రమాద భీమను అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిల ఫ్లెక్సీ ఫోటోలకు శనివారం బొమ్మకంటి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మకంటి సిద్దిరాజు గౌడ్, బూడిద బాలరాజు గౌడ్, బొమ్మకంటి జంపయ్య గౌడ్, జెల్ల భూపాల్ గౌడ్, జెల్ల విజయ్ గౌడ్, బూడిద యాదగిరి గౌడ్, బొమ్మకంటి రాజు, మార్క నరసింహులు గౌడ్, బుడిగే మల్లమ్మ, మార్కా బాలరాజ్, మార్క శంకరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గంగ భవానీ కళ్యాణోత్సవం

అడ్డగూడూరు, ప్రభాతవార్త :



అడ్డగూడూరు వాస్తవ్యులు తరతరాల నుండి వంశపార్యపరంగా గంగపుత్ర కులానికి సంబంధించిన వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గంగ భవానీ అమ్మవారి కళ్యాణోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలెంల సైదులు హాజరై అమ్మవారి ఆశ్శీసులు, చల్లని చూపులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండి సకాలంలో పంటలు పండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కళ్యాణోత్సవానికి ప్రభుత్వం ఆదుకుని పెద్ద ఎత్తున నిర్వహించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గంగాధరి యాదగిరి, గంగాధారి నగేష్, పాక సింహాద్రి, బైరెడ్డి రాజురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయంతో చేయూత



అడ్డగూడూరు, ప్రభాతవార్త :

మండలంలోని చిన్న పడిశాల గ్రామానికి చెందిన ఒర్సు వెంకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం గ్రామ యువత ఆధ్వర్యంలో మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబసభ్యులకు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తునికేసి సోమిరెడ్డి, ఒర్సు నవీన్, అంబటి అనిల్‌గౌడ్, ముస్కు మధుకర్‌రెడ్డి, దబ్బేటి సంజీవ్‌గౌడ్, నిమ్మనగోటి ప్రభుతేజ, మొర్రి మేకల అఖిల్‌యాదవ్, తుమ్మల కార్తీక్‌రెడ్డి, మంటిపెల్లి ఉపేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

## మానవసేవే మాధవ సేవగా ఆరాధ్య ఫౌండేషన్ సేవలు

అడ్డగూడూరు, ప్రభాతవార్త :



మండలంలోని రేపాక (డి) గ్రామానికి చెందిన ముక్కాముల నరసయ్య విద్యుత్‌ఘాతంతో ప్రమాదవశాత్తు ఇటీవల కాలంలో మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను శనివారం తెలంగాణ ఉద్యమకారులు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ పరామర్శించి రూ.3వేల ఆర్థిక సహాయం అందజేసి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రాజ్ మాట్లాడుతూ.. పేదలను ఆదుకోవాలని లక్ష్యంతో ఆరాధ్య ఫౌండేషన్ స్థాపించి తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరికి ఆపద వచ్చిన నేనున్నానంటూ తమకు తోచిన సహాయాన్ని అందించడంలో ఉన్న ఆనందం మరిదేనిలో లేదని, మానవులకు సేవ చేస్తే మాధవునికి చేసినట్లేనని భావిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు, పాల్గొన్నారు.

# బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

నిడమనూరు, మే 6 ప్రభాతవార్త

పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం వారికి మేలు చేయడమేమో గానీ అక్రమార్కుల జేబులు నింపుతుంది. సక్రమంగా పేదలకు బియ్యం అందించాల్సిన డీలర్లే కాసుల మోజులో వాటిని బ్లాక్ మార్కెట్‌కు తరలించి జేబులు నింపుకుంటున్న వైనం తాజాగా వెలుగు చూసింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని షాప్ నెంబర్ 43కు చెందిన డీలర్ మంగినపల్లి లక్ష్మీనారాయణ శనివారం 12 బస్తాల పిడిఎస్ బియ్యంను ట్రాక్టర్‌లో బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తుండగా కొందరు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ శోభన్‌బాబు ఆదేశాల మేరకు సిబ్బంది పిడిఎస్ బియ్యం తరలిస్తున్న ట్రాక్టర్‌ను డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కాగా గత కొంత కాలంగా సదరు డీలర్ లబ్దిదారులను మభ్యపెట్టి వారికి బియ్యం బదులు నగదు ముట్టజెప్పి కొనుగోలు చేసిన బియ్యాన్ని అక్రమ బియ్యం దందా రాయుళ్లకు అధిక రేటుకు విక్రయించి



సొమ్ము చేసుకుంటున్నాడని పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ అక్రమ తంతుపై పూర్తి విచారణ జరిపి అతని డీలర్‌షిప్ తొలగించాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి

హాలియా, మే 6, ప్రభాతవార్త:



బాల్య వివాహాలను అరికట్టాలని సర్పంచ్ సాలి, సూపర్ వైజర్ రమాదేవి అన్నారు. శనివారం అనుముల ప్రాజెక్టు హాలియా సెక్టర్ పంగవానికుంటతండాలో బేటి బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్స్ అశాలకు మొదటి కాన్పులో అడపిల్ల ఉండి రెండో కానుక్పలో ఉన్న గర్భిణీలను అబ్జర్వ్ చేయాలని, అడపిల్లని కడుపులో ఉండగానే చంపవద్దని, గవర్నమెంట్ అడ పిల్లల కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చిందన్నారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, గ్రామంలో 18 సంవత్సరాలలోపు అడపిల్లలకు వివాహం చేయరాదన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ ఎస్. సునిత, జ్యోతి, ఏఎన్ఎం పార్వతి, అశాలు సోని, సైదమ్మ, రాజకుమారి, నాగమ్మ, సరిత, వెంకటమ్మ, ధనమ్మ, దేవి, పోలీస్ డిపార్ట్‌మెంట్ హాతీరాం తదితరులు ఉన్నారు.

## పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా: ఎస్‌పి కె అపూర్వరావు

### అనారోగ్యంతో మృతిచెందిన ఎఆర్‌హెచ్‌సి కుటుంబానికి భద్రతా చెక్కు అందజేత

ప్రభాతవార్త-నల్లగొండ



జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎఆర్ విభాగంలో పనిచేస్తూ అనారోగ్యం కారణంగా మృతిచెందిన హెడ్ కానిస్టేబుల్ జె.బాలునాయక్ సతీమణి పద్మకు రూ.7,74,292 రూపాయల భద్రతా చెక్కును జిల్లా ఎస్‌పి అపూర్వరావు అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ చనిపోయిన పోలీస్ కుటుంబాలకు పోలీస్‌శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ధి సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని చెప్పారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంఓల ఎఓ మంజుభార్గవి, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాజ్, సోమయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

నార్కట్‌పల్లి, మే 5 ప్రభాతవార్త



మండలంలోని రైతులు ఎంతో కాలంగా తమ కష్టాలను తీరుస్తుందని నిరీక్షిస్తున్న బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు ట్రయల్ రన్ శనివారం విజయవంతం కావడంతో ఇందుకు సహకరించి రైతుల పక్షపాతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామ ప్రజలు మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతను తెలుపుకున్నారు.ప్రాజెక్టు పూర్తి స్థాయిలో పూర్తయి తమ చిరకాల కలలను సాకారం అయ్యేలా చూడాలని ఆయనను కోరారు.కార్యక్రమంలో మాజి ఎంపిటిసి పనస వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు గండమల్ల నర్సింహ్మా, నగేశ్, ఆంజనేయులు, కన్నెబోయిన నర్సింహ్మా, శివ, ఏడుకొండలు, యాదగిరి, బైరరెడ్డి శ్యామ్, నర్సి రెడ్డి, గట్టిగుండ్ల నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ పోరాట ఫలితమే ఉదయ సముద్రం ట్రయల్ రన్

నార్కట్‌పల్లి, మే 5 ప్రభాతవార్త



ఉదయసముద్రం పెండింగ్ పనులను పూర్తి చేసి ఆయకట్టు సాగునీరు అందించాలని మహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేసిన దీక్ష ఫలితమే శనివారం ప్రాజెక్టు ట్రయల్ రన్ నిర్వహించడం అని బిఎస్పీ మండల అధ్యక్షుడు చెరుకుపల్లి శాంతి కుమార్ అన్నారు.ట్రయల్ రన్ చేసి వదిలేయకుండా చిత్తశుద్ధితో మిగిలిన పనులను పూర్తి చేసి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించనప్పుడే రైతులకఉపయోగం కలుగుతుందని ఆయన అన్నారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్దయర్శి వంగాల లక్ష్మయ్య, కార్యదర్శి మేడి వాసుదేవ్, మహేశ్, నాగరాజు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రిక ఆవిష్కరణ

నార్కట్‌పల్లి, మే 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ పంచమ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవ ఆహ్వానపత్రికలను శనివారం గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు చొల్లేటి బ్రహ్మాచారి, గుంటోజు రమేశ్,



చొల్లేటి శ్రీనివాసాచారి, అద్దంకి కృష్ణమాచారి, చొక్కొళ్ళ పుష్పగిరి, గడగోజు సత్యనారాయణచారి, ఉత్తరపల్లి అనంతాచారి మరియు ధర్మకర్తలు పాల్గొన్నారు.

## క్రిష్టినా మేరీ మృతదేహాన్ని సందర్శించిన ఉపాధ్యాయులు

గుండాల, ప్రభాతవార్త :



మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ బండ కొత్తపల్లి పాఠశాలలో (ఎల్ఈటీ తెలుగు) విధులు నిర్వహిస్తున్న కుమారి మర్రి క్రిస్టినారొసెట్టి మృతిచెందగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగటి వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి యాదగిరి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్.నరసయ్యలు మృతదేహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రూ.20వేలు దహన సంస్కారాల నిమిత్తం ఆమె కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డప్పు భిక్షం, నర్సయ్య, యాసోజు శ్రీధర్, గంట మారయ్య, ఉషశ్రీ, నాగమ్మ, రవీందర్, నరేష్, తదితరలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

గుండాల, ప్రభాతవార్త :



గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతుగా మత్స్యసహకార సంఘం నాయకులు దుంపల సోమన్న మాట్లాడుతూ .. గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. న్యాయమైన డిమాండ్‌లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి సత్యనారాయణ, గ్రామపంచాయతీ సిబ్బంది యమగాని గోపాల్, నరసింహాచారి ప్రభాకర్, అయోధ్య, పరుశురాములు, మతిన్, మహేందర్, రామకృష్ణ, యాదయ్య, మల్లయ్య, సామిల్ ఇందిరా, అనిత, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఎస్ఐకి పలువురి ఘన సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:

ఎస్ఐగా చక్కటి విధులు నిర్వర్తించిన జి.శ్రీనివాస్ రెడ్డిని శనివారం పలువురు చేనేత శాలువలు, పూలమాలలతో సత్కరించారు. ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ దపంతులు, బిఆర్ఎస్ నాయకులు కొమ్ము పాండు, సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం, రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, ఇతర నాయకులు సత్కరించి శ్రీనివాస్‌రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. రాజాపేట ఎస్సైగా సుధాకర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఉప్పల్ పోలీస్ స్టేషన్ నుండి ఆయన రాజాపేటకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఎస్ఐని సన్మానించారు.

# రక్తదానంతో ప్రజల ప్రాణాలను కాపాడవచ్చు



*వలిగొండ ప్రభాతవార్త:*

రక్తదానం చేయడంతో ప్రాణపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చు అని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మొగిళిపాక గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు ప్రముఖ్య పుణ్యక్షేత్రం మచ్చగిరిపేట చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి జన్మదినం సందర్భంగాఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ముద్దసాని జన్మదిన కేక్‌ను కట్ చేసి మాట్లాడుతూ.. కిరణ్‌రెడ్డి గ్రామ అభివృద్ధికి సహకరించడం, ఆపదలో ఉన్న గ్రామస్తులకు చేయూతనందించి గ్రామప్రజలకు నేను ఉన్నాను అని భరోసానిచి సహాయం చేయడం అభినందనీయమని ఆయనను ఘనంగా



ఘజమాలతో సన్మానించారు. ఇంకా అనేక సేవా కార్యక్రమాలు అందించి ప్రజల మన్నలు పొందాలని సూచించారు. అనంతరం స్థాని డైమాండ్ యూత్ ఆధ్వర్యంలో నిర్మించిన పాటను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముద్దసాని శశికళారెడ్డి, ఎపీటీసీ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటొరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జన్మదినం సందర్భంగా సుమారు 450 మందికి గొడగడియారాలను అందించారు. అదేవిధంగా రాత్రి గ్రామప్రజలకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా నోటు పుస్తకాలు

## 2023-24 విద్యా సంవత్సరం నుంచి అమలుజూన్ 2 నుండి బడిబాట కార్యక్రమం

*శాలిగౌరారం 06 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు 2023-24 విద్యా సంవత్సరం నుంచి ఉచితంగా నోటు పుస్తకాలు అందజేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇప్పటికే ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఏడాదికి ఒక్కో విద్యార్థికి రెండు జతల చొప్పున ఏకరూప దుస్తులను అందజేస్తుంది. ఈ ఏడాది జూన్ 2 నుంచి చేపట్టనున్న బడిబాట కార్యక్రమంలోనే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాథమిక పాఠశాలల్లోని 1-5వ తరగతుల విద్యార్థులకు వర్క్ బుక్స్, 6-10వ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేయాలని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇప్పటికే ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్నారు. ద్విభాష పుస్తకాలను (తెలుగు, ఆంగ్లము) విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వం సరఫరా చేస్తుంది. నోటు పుస్తకాలు విద్యార్థులే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఒక్కో విద్యార్థికి సంవత్సరానికి సుమారు రూ.3 వేల వరకు భారం పడుతుంది. 10వ తరగతి విద్యార్థులకైతే సుమారు రూ.6 వేల వరకు నోటు పుస్తకాలకు ఖర్చు చేయాల్సి వస్తుంది. ప్రభుత్వం నిర్ణయంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో 2016 పాఠశాల విద్యార్థులకు లబ్ది చేకూరనుంది. జూన్ 2 నుండి గ్రామాల్లో, పట్టణాల్లో బడిబాట కార్యక్రమం చేపట్టాలని ఆదేశాలు ఉన్నాయి. బడిబాట ద్వారా ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి విద్యార్థులతో ర్యాలీలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధన తీరుపై అవగాహన కల్పించి విద్యార్థులను విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాల్సి ఉంటుంది. బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలి. తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేయాలని నిర్ణయించారు. పాఠశాల పునఃప్రారంభం రోజున సర్కారు బడులలో పండగ వాతావరణం నెలకొల్పాలని సూచించింది. మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులను జూన్ మొదటి వారం నాటికి పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నల్లగొండ జిల్లాలో 1126 ప్రాథమిక, 128 ప్రాథమికోన్నత, 229 ఉన్నత పాఠశాలలో 88806 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 700 ప్రాథమిక, 81 ప్రాథమికోన్నత, 217 ఉన్నత పాఠశాలలో 67000 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. భువనగిరి జిల్లాలో 488 ప్రాథమిక, 70 ప్రాథమికోన్నత, 171 ఉన్నత పాఠశాలలో 55204 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు అందించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని పాఠ్య పుస్తకాల్లో తిరిగి ప్రవేశపెట్టాలి

*నల్లగొండ టౌన్, మే 6 ప్రభాతవార్త*

జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర 4వ వార్షిక సభలు జిల్లా కేంద్రంలోని డార్విన్ ప్రాంగణం(మనోరమ హోటల్ సమావేశ మందిరం)లో డాక్టర్ కోయి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగాయి. డాక్టర్ సిహెచ్ మోహన్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆచార్య కోయి కోటేశ్వరరావు జెవివి ఉద్యమ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ప్రకృతి వనరులు ధ్వంసం చేయబడుతున్నాయన్నారు. పాలకులు కార్పోరేటర్‌లకు దాసోహం అయి వారి అభివృద్ధికి తగు కార్యాచరణ చేస్తూ ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నారన్నారు. జన విజ్ఞాన వేదిక కార్యకర్తలు ప్రజలను చైతన్యం చేసే దిశగా చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని వారికి సంపూర్ణ మద్దతు ఇస్తూ ముందుకెళ్లేందుకు సహకరిస్తామన్నారు. జెవివి పూర్వ అధ్యక్షులు కెఎల్ కాంతారావు మాట్లాడుతూ రాజ్యం అంతర్జాతీయంగా, జాతీయంగా, రాష్ట్రీయంగా సైన్స్‌కు, పరిశోధనలకు ఎలాంటి ప్రోత్సాహం ఇవ్వడం లేదన్నారు. తమ అనాలోచిత ప్రభుత్వ పాలసీలతో ప్రజలను మూఢత్వం వైపు మరల్చుతూ చైతన్యరహితులను చేస్తుందన్నారు. జన విజ్ఞాన వేదిక సభ్యులు ప్రజా చైతన్యం చేసే దిశ ప్రత్యక్ష కార్యాచరణ చేసే బాధ్యతను ప్రస్తుతం మరింతగా పెరిగిందన్నారు. శాంతిస్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత డాక్టర్ సిహెచ్ మోహన్‌రావు మాట్లాడుతూ మూఢనమ్మకాల వల్ల సమాజానికి ఎంత నష్టం ఉంటుందో వాటి గురించి




ప్రజల్లో ఖచ్చితంగా చైతన్యం చేయాలన్నారు. డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం గురించి ఎన్నో ఉదాహరణలు, రుజువులతో వివరించారు. ఈ సిద్ధాంతం వలన సమాజం ఎలా పూర్వగమనంలోకి వెళ్తుందో తెలియజేశారు. పాఠ్యాంశాల నుండి దీన్ని తొలగించడం అశాస్త్రీయమని వెంటనే డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని తిరిగి పాఠ్య పుస్తకాల్లో ప్రవేశపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, అమరయ్య, రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణారెడ్డి, రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి విచ్చేసిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన ప్రవీణ్, ఇందు

*మోత్కూరు, ప్రభాతవార్త :*





నారాయణపేట జిల్లాలోని మక్తల్ మినీ స్టేడియంలోని 42వ సీనియర్స్ పురుషులు, మహిళల రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ సెలక్షన్స్ శుక్రవారం రోజున నిర్వహించిన పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన చక్కని క్రీడా కనబరిచి జాతీయ స్థాయికి యాదాద్రి భువనగిరి జిల్లా క్రీడాకారులు సీ.హెచ్.ప్రవీణ్ (ముషిపట్ల), బీ. ఇందు, (జానకిపురం) ఎంపిక అయినట్లు యాదాద్రి భువనగిరి జిల్లాకు షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నర్ర చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు మానస తెలిపారు. ఈ నెల 25 నుండి 28 తేదీల్లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో అరిద్వార్‌లో జరుగు జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో ఈ క్రీడాకారులు పాల్గొంటున్నారని, రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మోత్కూరు యాదయ్య తెలిపారు. ఎంపిక అయిన క్రీడాకారులను జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ మెంబర్స్ కే.క్రిష్ణకుమార్, ఎం.నవీన్, బీ.మహేష్, కే.రమేష్, వై.నరసయ్య, తదితరులు అభినందించారు.

# త్వరలో జిల్లా కేంద్రంలో మంత్రి పర్యటన

*నల్లగొండ టౌన్, మే 6 ప్రభాతవార్త*



నల్లగొండ జిల్లా కేంద్రంలో త్వరలో ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పర్యటన ఉన్నందున అభివృద్ధి పనులు అన్నింటిని సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి సంబంధిత కాంట్రాక్టర్లు, మున్సిపల్ అధికారులకు సూచించారు. శనివారం పట్టణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్రిగూడ జంక్షన్ నుండి గడియారం సెంటర్ వరకు వేసిన రోడ్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. హైదరాబాద్ రోడ్డులో గల వివిధ దుకాణదారులుల ఫుట్‌పాత్‌ల మీద ఎలాంటివి ఉంచకుండా శుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్‌తో పాటు మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అశోక్, వెంకన్న, నరసింహారెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ దిలీప్, రవీందర్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, శ్రీనివాస్, హరితహారం సిబ్బంది, సంబంధిత కాంట్రాక్టర్లు ఉన్నారు.

# రైస్ మిల్లును తనిఖీ చేసిన తహసీల్దార్

*కనగల్, మే 6 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కురంపల్లిలో గల మహావీర్ రైస్ మిల్లును శనివారం తహసీల్దార్ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లుకు ఇప్పటి వరకు 60 వేల క్వింటాళ్ల ధాన్యం కేటాయించినట్లు తెలిపారు. శనివారం 25 లారీలకు సంబంధించిన లోడ్‌లో 10 లారీల లోడ్ దిగుమతి అయిందని, 15 లారీలకు సంబంధించి ఇంకా దిగుమతి జరుగుతుందన్నారు. ధాన్యం దిగుమతిని ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని మిల్లు యాజమాన్యానికి సూచించారు.

# జియో టాగులతో చేనేత జీవితాలను ఆగం చేసిన తెలంగాణ ప్రభుత్వం

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

పీపుల్స్ మార్చి పాదయాత్రలో భాగంగా భూదన్‌పోచంపల్లి పట్టణంలోని కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద చేనేత కార్మికులు చేపట్టినటువంటి దీక్షలో పాల్గొని వారికి మద్దతు తెలిపిన సిఎల్పి నేత భట్టి విక్రమార్క, డిసిసి అధ్యక్షుడు కుంభ అనిల్‌కుమార్‌రెడ్డి. ఈ సందర్భంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. చేనేత కార్మికుల ఆకలి చావులు ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని తెలంగాణ వచ్చిన తర్వాత తమ యొక్క బతుకులు మారుతాయి అని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో చేనేత ఆకలి చావులు రోజురోజుకు పెరుగుతున్నాయని, నాటి కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో చేనేతలకు లబ్ధి చేకూరే విధంగా స్కీములు రూపొం దించిందని, ప్రస్తుతం బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జీయో టాగులతో నేతల జీవితాలను ఆగం చేశారని చేనేత వస్త్రాలపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టిని వెంటనే రద్దు చేయాలని దళిత బంధులాగా చేనేత బంధు ఒక్కొక్కరికి రూ.10లక్షలు అందించే విధంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేనేత కార్మికులకు 10లక్షల ఎక్స్గ్రేషియా నులు సబ్సిడీ సకాలంలో అందించే విధంగా చూస్తామని తెలిపారు. డిసిసి అధ్యక్షుడు కుంభ అనిల్‌కుమార్‌రెడ్డి చేనేత దీక్షకు మద్దతు తెలుపుతూ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్‌కి సిరిసిల్ల మీద ఉన్న ప్రేమ పోచంపల్లిపై లేదని, దేశానికి రైతన్న ఎంత అవసరమో నేతన్న కూడా అంతే అవసరమని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేనేత రుణమాఫీ చేస్తుందని జియో ట్యాగ్ కలిగిన ప్రతి ఒక్కరికి రూ.10లక్షల ఎక్స్గ్రేషియా కల్పిస్తుందని తెలిపారు. అలాగే ఈటీవలో మరణించిన చేనేత కార్మికులకు ప్రభుత్వం నుండి సహాయం అందని వారికి ఒక్కొక్కరికి రూ.20వేలు ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్, మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, మెరుగు శశికళ, మరి నర్సింహారెడ్డి, లవకుమార్, కాంగ్రెస్ కార్యకర్తలు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణపై మాయావతి వైఖరి స్పష్టం చేయాలి

**మునుగోడు, మే 6 ప్రభాతవార్త**

బిఎస్పీ అధినేత్రి మాయావతి ఎస్సీ వర్గీకరణపై తన వైఖరిని స్పష్టం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కొమిరే స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ ఇరిగి శ్రీశైలం మాదిగలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మహాజన సోషలిస్టు పార్టీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీల్లో ఎవరి జనాభా ఎంత ఉందో వారికి అంత వాటా ఉండాలనేది కాన్షీరాం సిద్ధాంతమని, ఆ సిద్ధాంతానికి బహుజన సమాజ్ పార్టీ కట్టుబడి ఉంటే, కాన్షీరాం మీద గౌరవం ఉంటే మాయావతి ఈ నెల 7న హైద్రాబాద్‌లో జరుగుతున్న బిఎస్పీ పార్టీ తెలంగాణ భరోసా సభలో తక్షణమే ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ భరోసా సభకు వసు_్తన్న మాయావతి ఎస్సీ వర్గీకరణ మీద సానుకూల ప్రకటన చేసి మాదిగలకు భరోసా ఇచ్చి సామాజిక న్యాయం పట్ల నిబద్ధతతను చాటుకోవాలన్నారు. మాయావతి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విషయంలో దాటవేత ధోరణి అవలంభిస్తే చారిత్రక ద్రోహం చేసిన పార్టీగా భావిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా మాయావతి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విషయంపై దృష్టిసారించాలన్నారు. రిజర్వేషన్ల విషయంలో సరైన నిర్ణయం తీసుకోకపోతే తెలంగాణలో బిఎస్పీ పార్టీని మాదిగలను దూరం చేసుకున్న పార్టీగా మిగిలిపోతుందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దుబ్బ గోపాల్ మాదిగ, ఎంఎస్‌పి నాయకులు బుషిపాక రణవీర్ మాదిగ, గ్యార్ శ్రీనివాస్ మాదిగ, వడ్డె రంజిత్ మాదిగ పాల్గొన్నారు.



# కోతులనుండా ప్రజలను కాపాడండి

## .పట్టించుకోని అధికారులు

**దేవరకొండ,6మే,ప్రభాతవార్త:**

అటవి ప్రాంతం నానాటికీ అంతరించిపోవడంతో వ్యన్యప్రాణులు అల్లాడిపోతున్నాయి.దీంతో కోతుల గుంపు పల్లెటూర్ల పరిధిదాటి పట్టణాలపై విరుచుకుపడుతున్నాయి.దేవరకొండ పట్టణంలో కోతుల బెడద ఎక్కువై జనావాసాలపై దాడులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.ఏమాత్రం అజాగత్రగా ఉన్నా ఇండ్లలోకి చొరబడి ఆహార పదార్థాలు , తినుబండారాలు ఎత్తుకెళ్లడంతో పాటు ఇల్లంతా చిందరవందర చేస్తూ వెళ్లగొట్టడానికి ప్రయత్నిస్తే కరవడానికి మీదకు వస్తున్నాయని ప్రజలు అంటున్నారు. ఇక చిన్నపిల్లలపై దాడులు చేస్తూ వారి చేతులలో ఉన్నతినుబండాలకోసం పిల్లలను గాయపరుస్తున్నాయి.వాటి దాడిని తట్టుకోలేక ప్రజలు అల్లాడిపోతున్నారు.గ్రామాలు , వ్యవసాయ క్షేత్రాలలో చెట్లు నరికివేయడంతో వాటికి ఆవాసంలేకుండా పోయి పట్టణాలపై పడుతున్నాయి.అంతేకాకుండా వాటి సంఖ్య పెరిగిపోతూ ఆహారం దొరకక పట్టణాలకు చేరి దాడి చేస్తున్నాయి.వన్యప్రాణుల సంరక్షణ అధికారులు తగిన చర్యలు తీసుకుని కోతులబెడదనుండి ప్రజలను రక్షించాలని వారు కోరుతున్నారు.అంతేకాకుండా వాటి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతుంది.ఈ నేపథ్యంలో బయటికి వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు. దేవరకొండ పట్టణంలోని అన్ని వార్డులలో వందల సంఖ్యలో మూకుమ్మడిగా కోతులు దాడి చేసి పిల్లలు ,పెద్దలను గాయపరుస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని, వాటి నివారణ చర్యలు తీసుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. ప్రజలు మున్సిపాలిటి అధికారులకు ,ప్రజా ప్రతినిధులు చొరవతీసుకుని కొతుల బెడదనుండి కాపాడాలని కోరుతున్నారు.



**కోతులనుండా ప్రజలను కాపాడండి:**

....నూనె సురేష్ అడ్వకేట్



దేవరకొండ పట్టణంలో కోతుల బెడద తీవ్రస్థాయిలో ఉందని ,వీటివల్ల ప్రజలు, చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నా రు. అదేవిదంగా బ్యాంకులు , ఆఫీస్‌ల దగ్గర కూడా వాటి బాధ త ట్టుకో లేకుండా ఉంది.గత మూడురోజుల క్రితం పోస్టఆఫీస్ వద్ద కోతులదాడిలో గాయపడ్డాను.చేతిలో ఏ వస్తువు ఉన్నా తినుబండాలేమో అని లాక్కోవడానికి మీదకు వస్తూ ,బెదిరిస్తే గాయపరుస్తున్నాయి. ఎప్పుడు ఏం చేస్తాయో అని భయపడాల్సి వస్తుంది.ు అధికారులు చర్యలు తీసుకుని కోతుల బెడద నుండి కాపాడాలని కోరుతున్నాం.

# ఘనంగా నృసింహునికి హంస వాహన సేవ

**మఠంపల్లి మే 6 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి తిరుకళ్యాణ మహోత్సవాలలో భాగంగా శనివారం స్వామివారి హంస వాహన సేవా కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. ఉదయం ఆలయంలో ప్రాతఃకాలార ్చన, సుప్రభాతసేవ, ద్రవిడ ప్రబంధనసేవాకాలం, మూలవిరాట్‌కు అభిషేకం, అర్చనలు, ప్రబోధిని, మంత్ర పుష్ప నీరా జనములు, శ్రీరాజ్యలక్ష్మి అమ్మవారికి సహస్రకుంకుమార ్చన, శ్రీసూక్తసహిత మహాలక్ష్మియాగం తదితర కార్యక్రమా లను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీస్వామివారికి కృష్ణానదిలో హంసవాహన ఉత్సవ కార య క్రమం, సప్తర్షిపూజ, సదస్యమహోత్సవం, మహదాశీర్వచనము, ఫలప్రదాన మహోత్సవం తదితర కార్యక్రమాల ను కన్నుల పండువగా నిర వ్వహించారు. ఉత్సవాలలో భాగంగా తెలుగు రాష్ట్రాల నుండి వివిధ ప్రాంతాలనుండి పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దరి ్శంచుకొని తరించారు. ఈ కార ్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలుచెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈవో సిరికొండ నవీన్, అర్చకులు బొర్రా వెంకటవాసుదేవాచార్యులు, తూమాటి రామాచార్యులు, శ్రీనివాసాచార్యులు, బ్రహ్మాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల అధ్వర్యంలో రాస్తారోకో

**హాలియా, మే 6, ప్రభాతవార్త:**



హాలియాలోని ఇందిరాగాంధీ సర్కిల్ వద్ద మహాజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల అధ్వర్యంలో శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత బంధువులు పథకంలో అవినీతికి పాల్పడిన అధికార పార్టీ ఎమ్మెల్యేలను పార్టీ నుంచి భర్తరప్ చేసి వారి నుంచి సొమ్ము రికవరీ చేసి బాధితులకు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్టంలో దళితుల అభివృద్ధి దృష్ట్యా ఏర్పాటు చేసినటువంటి దళిత బంధు పథకంలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు లబ్ధిదారుని నుంచి మూడు లక్షల దాకా అవినీతికి పాల్పడ్డారని, అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా నా దగ్గర ఉందంటూ తీరు మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గార్లపాటి ప్రసాద్, మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిమడుపు శ్రీనివాస్, జిల్లా నాయకులు గడుసు సైదీష్, పోలేని యాదయ్య, బొజ్జ చిన్న, ఏర్పుల వెంకటయ్య, చరణ్, ఈరయ్య, కోటేష్, నాగరాజు, శేఖర్, శ్రీను, కోటరాజు, అనిల్, విజయ్, సూరయ్య తదితరులు ఉన్నారు.